

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 11, ఫిబ్రవరి 2025 16 పేజీలు

# చివరి రోజు 18 మంది నామినేషన్లు దాఖలు



2వ పేజీలో...

**ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాటి**

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త ఫిబ్రవరి 10

వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా చివరి రోజైన సోమవారం (18 )మంది అభ్యర్థులు (27) సెట్ల నామినేషన్లను




# మార్పు రాకుంటే చర్యలు తప్పవు

**కలెక్టర్ హనుమంతరావు**

రామన్నపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండలంలోని జనంపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రాజా పనిలో మార్పు రాకుంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం ఆయన ఆకస్మికంగా గురుకుల పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని అటెండెన్స్, పలు రికార్డును, పరిసరాలను, మూత్రశాలలు, మరుగుదొడ్లను పరిశీలించారు. స్నానపు గదులపై ఉన్న సింటెక్స్ ట్యాంకులను పరిశీలించారు. సింటెక్స్ ట్యాంకులు అపరిశుభ్రంగా ఉండడంతో పాటు జెర్రిలు, పాకూడు ఉండడంతో ప్రిన్సిపల్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా ఉన్నావని, మళ్లీ తనిఖీకి వచ్చేసరికి ఇలాగే ఉంటే చర్యలు

2 లో..



# నేడు పోలింగ్ కేంద్రాల జాబితా.. విడుదల

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 71 జెడ్పీటీసీలు, 762 ఎంపీటీసీ స్థానాలు
- ఈనెల 15న తుది జాబితా విడుదల
- ప్రాదేశిక ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో అధికారులు
- తేలాల్సిన రిజర్వేషన్లు

2 లో..

**మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రదర్శించనున్న అధికారులు**

**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట) :** మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాటల్లో నిమగ్నమయ్యారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధికారులు పోలింగ్ కేంద్రాల లకు సంబంధించి జాబితాల ప్రకటన లో నిమగ్నమయ్యారు. అధికారు ల ఏర్పాట్లు హడావుడి చూస్తుంటే ఎన్నికలు జరగడం ఖాయమని స్పష్టమవుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 71 జడ్పిటిసిలు 762 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఆయా స్థానాల పరిధిలో నేడు పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను విడుదల చేసి ఈనెల 15న తుది జాబితాను విడుదల చేయనున్నారు.

8వ పేజీలో..



# బాధితుల సమస్యలను పరిశీలించాలి

**ఎస్పీ శరత్ చంద్ర పవార్**

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త ఫిబ్రవరి 10 జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు ఈ రోజు ఎక్కువగా భూ సమస్యలు ఫైనాన్స్ సమస్యలు భార్యాభర్తల మధ్య సమస్యలు రాగ బాధితుల ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా







# తేలిన లెక్క

- సాగు విస్తీర్ణంలో ఆరు లక్షల 6వేల 669 ఎకరాలు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 4 లక్షల 10వేల ,997 మంది
- రైతులకు307. 43 కోట్ల రైతు భరోసా నిధులు జమ

**భువనగిరి, ప్రభాతవార్త :** సాగుకు యోగ్యమైన భూముల వివరాల లెక్కను ఎట్టకేలకు తేల్చారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరులక్షల 06 వేల 669 ఎకరాల భూములు సాగులో ఉన్నాయని, వాటిని రెండు లక్షల 81 వేల 464 మంది రైతులు సేద్యం చేస్తున్నారని అందగానో ప్రభుత్వ రైతు భరోసా కింద 363 కోట్ల 99 లక్షల 49 67 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయాల్సి ఉన్నట్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లాయి. ఇదిలా ఉండగా ప్రభుత్వం ఇటీవల ఎకరంలోపు భూములు కలిగిన రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేసేందుకు పచ్చజెండా ఊపడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 3 లక్షల 28వేల 501 మంది రైతులకు గాను 196 కోట్ల 51 లక్షల 58 వేల 604 రూపాయలను రైతుల ఖాతాలో జమ చేశారు. అందులో నల్గొండ జిల్లాలో 1,55,232 మంది రైతులకు గాను 88 కోట్ల 48లక్షల 8వేల 319 రూపాయలు, సూర్యాపేట జిల్లాలో 96,473 మంది రైతులకు గాను 61 కోట్ల 58 లక్షల 62వేల 090 రూపాయలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 78వేల 795 మంది రైతులు గాను 46 కోట్ల 44 లక్షల 93వేల,195 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేశారు.



2 లో..

## నేడు పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల

(మొదటి పేజీ తరువాయి..)

విడుదల అనంతరం పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు సౌకర్యాలు కల్పించనున్నారు. 700 మందికి ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లో 235 ఎంపీటీసీ స్థానాలు 23 జెడ్పిటిసి స్థానాలు ఉన్నాయి. జిల్లాలో ఎంపీటీసీ స్థానాల సంఖ్య పెరగలేదు. గతంలో ఉన్న మాదిరిగానే ఉన్నాయి. 700 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా నేడు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు జాబితాను విడుదల చేయనున్నారు. ఈనెల 11 నుంచి 13 వరకు పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఈనెల 14న అభ్యంతరాలను కలెక్టర్ల అనుమతికి పంపుతారు. ఈనెల 15న తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రకటిస్తారు. రిజర్వేషన్లపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. రిజర్వేషన్ల ప్రకటనకై వివిధ పార్టీల శ్రేణులు ఎదురుచూస్తున్నారు. రిజర్వేషన్లు తేలితే రాజకీయ వేడి పెరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి తో పాటు ఎంపీడీవోలు ప్రధాన పాత్ర వహిస్తారు. ఒక్కొక్క మండలానికి ఒక రిటర్నింగ్ అధికారి 4 ఎంపీటీసీ స్థానాలకు ఒకరు చొప్పున అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమిస్తారు. వీరు పోలింగ్ కేంద్రాల ప్రకటన ఎన్నికల సిబ్బంది నియామకం రిజర్వేషన్ల అమలు ఎన్నికల సిబ్బందికి శిక్షణ తదితర అంశాలను చూసుకుంటారు. అంతేకాకుండా ప్రిసైడింగ్ అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను కూడా నియమిస్తారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు విద్యుత్తు లైటింగు తదితర సౌకర్యాల కల్పనకు అధికారులు చర్యలు చేపట్టారు. నల్లగొండ జిల్లాలో 31 జడ్పిటిసిలు 350 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 జడ్పిటిసిలు 177 ఎంపిటీసీ స్థానాలు ఉన్నాయి. ఆయా స్థానాల పరిధిలో నేడు పోలింగ్ కేంద్రాల ముసాయిల జాబితా విడుదల చేయనున్నారు. ఇది ఇలా ఉండగా సూర్యాపేట జిల్లాలో పదిమందికి మాస్టర్ ట్రైనర్లుగా ఈనెల హైదరాబాదులో శిక్షణ ఇచ్చారు. ఈనెల 12న మాస్టర్ ట్రైనర్లు రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ ఇస్తారు. పోలింగ్ సిబ్బందికి మొదటి విడతగా ఈనెల 15న శిక్షణ ఇవ్వనున్నారు. ఎంపీటీసీ స్థానాల పరిధిలో కూడా క్లస్టర్లు ఏర్పాటు చేసి ఏఆర్ఓ లకు శిక్షణ ఇవ్వనున్నారు. కాగా అధికారులు మాత్రం ఏ మాత్రం ఆలస్యం చేయకుండా పనుల్లో నిమగ్నమయ్యారు. జిల్లాస్థాయి లో కలెక్టర్లు ఎప్పటికప్పుడు పర్యేక్షిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ నేడు పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా విడుదల కానున్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా త్వరలోనే మోగుతుంది.

## తేలిన లెక్క

(మొదటి పేజీ తరువాయి..)

పైలెట్ గ్రామాల కింద ఎంపిక అయిన రైతుల ఖాతాలో జనవరి 26 భరోసా నిధులను విడుదల చేశారు. ఇందులో భాగంగా82వేల496 మంది రైతుల కుఉమ్మడి జిల్లా లో 110.92 కోట్లు జమవిడుదల చేయడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17,578 మంది రైతులకు 26.95 కోట్లు 17 మండలాల్లో పరిధి లో పై లెట్ గ్రామాలుగా ఎంపిక చేసిన రైతుల ఖాతాలో నిధులను జమ చేశారు .అదే నల్లగొండ జిల్లాలో 31 మండలాల పరిధిలో 35568 మంది రైతులకు గాను 46.93 కోట్ల నిధులు రైతు భరోసా స్కీం కింద రైతుల ఖాతాలో జమ అయ్యాయి .సూర్యాపేట జిల్లాలో 23 మండలాల పరిధిలో 29352 మంది రైతులకు గాను 37.84 కోట్ల నిధులు రైతు భరోసా స్కీం కింద రైతుల ఖాతాలో జమ అయ్యాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 71 మండలాల పరిధిలోని 71 రెవిన్యూ గ్రామాల్లో రైతు భరోసా నిధులను ప్రభుత్వం విడుదల చేసింది . వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 318 గ్రామాల్లో 20వేల2 27 ఎకరాల్లో సాగుకు యోగ్యం కాని భూములు ఉన్నట్లు జిల్లా అధికా రులు ఇటీవల చేసిన సర్వేలో గుర్తించారు. ఈ భూములను మినహాయించి 325 గ్రామాల్లో 6లక్షల 6 వేల669 ఎకరాల భూములు సాగు లో ఉన్నట్లు గుర్తించారు .ఇందులో అడ్డగూ డూరు మండలం 11 గ్రామాల పరిధిలో 10వేల 957 మంది రైతులు 25571 ఎకరాలను సేద్యం చేసుకున్నందుకు 15కోట్ల 34 లక్షల 27 వేల636 రూపాయలను, ఆలేరు మండలంలో 17 గ్రామ పంచాయతీలో 14827 మంది రైతులు 29వేల 988 ఎకరాల ను సేద్యం చేసుకునే రైతులకు 17 కోట్ల 99 లక్షల 31వేల710, ఆత్మకూరు మండలంలో 17 గ్రామ పంచాయతీ పరిధిలో 15048 మంది రైతులు 36,273 ఎకరాలను సేద్యం చేస్తున్నందుకు 21 కోట్ల 76లక్షల 40 వేల 664, గుండాల మండలంలో 17 గ్రామాల పరిధిలో 15252 మంది రైతులు 33 వేల394 ఎకరాల్లో పంట లను సాగు చేస్తున్నందుకు 20 కోట్ల మూడు లక్షల 64 వేల 494 రూపాయలు ,మోతుకూరు మండలంలో 13 గ్రామపం చాయతీ పరిధిలో 11వేల2 02 మంది రైతులు 28,764 ఎకరా లను సేద్యం చేస్తున్నందుకు గాను 17 కోట్ల 25 లక్షల 87 వేల 168 రూపా యలు, పోచంపల్లి మండలంలో 23 గ్రామాల పరిధిలో 16వేల38 మంది రైతులు 34624 ఎకరాల భూమిని సేద్యం చేస్తున్నందుకు 20 కోట్ల 77 లక్షల 48 వేల 422 ,భువనగిరి మండలంలో 29 గ్రామా ల పరిధిలో 22,651 మంది రైతులు 48 వేల 305 ఎకరాల్లో భూముల సేద్యం చేస్తున్నందుకు గాను 28 కోట్ల 98లక్షల32వేల 572 ,బీబీనగర్ మండలంలో 25 గ్రామాల పరిధిలో 13వేల867 మంది రైతులు 26వేల 645 ఎకరాల భూములను సేద్యం చేస్తున్నందుకు గాను 15 కోట్ల 98 లక్షల 73 వేల 480, చౌటుప్పల్ మండలంలో 18 గ్రామాల పరిధిలో 19వేల595 మంది రైతులు 41 వేల473 ఎకరాల భూమిని సేద్యం చేస్తున్నందుకు 24 కోట్ల 88లక్షల 41వేల463 రూపాయలు, నారాయణపురం మండలంలో 20 గ్రామాల పరిధిలో 18వేల573 మంది రైతులు 38వేల280 ఎకరాల్లో సేద్యం చేస్తున్నందుకు గాను 22 కోట్ల 96లక్షల 82వేల 891రూ పాయలు, రామన్నపేట మండలం పరిధిలో 21 గ్రామపంచాయతీ పరిధిలో 17వేల919 మంది రైతులు 42వేల 430 ఎకరాలలో భూమిని సేద్యం చేసుకున్నందుకు గాను 25 కోట్ల 45 లక్షల82వేల 319 రూపాయలు, వలిగొండ మండలంలో 31 గ్రామాల్లో 25వేల 828 రైతులు 62వేల 704 ఎకరాల భూమిని సేద్యం చేస్తున్నందుకు 37 కోట్ల 62లక్షల27వేల 441,బొమ్మల రామారం మండల పరిధిలో 23 గ్రామాల పరిధిలో 16 వేల ఎనిమిది వందల ఆరు మంది రైతులు 29వేల794 ఎకరాల భూమిని సేద్యం చేస్తున్నందుకు 17 కోట్ల 87 లక్షల 69 వేల 160 రూపాయలు,

మోత్కూరు మండలంలో 11 గ్రామ పంచాయతీ పరిధిలో 12వేల47 మంది రైతులు 30వేల 884 ఎకరాల్లో భూములను సేద్యం చేసుకున్నందు కుగాను 18 కోట్ల 53లక్షల 8వేల 643 ,రాజా పేట మండలం పరిధిలో 19 గ్రామ పంచాయతీలో 17వేల 436 మంది రైతులు 38వేల 240 ఎకరాల్లో చేస్తున్నందుకు గాను 22 కోట్ల 94 లక్షల 41వేల 872 రూపాయలు ,తుర్కపల్లి మండలంలో 22 గ్రామాల పరిధిలో 19వేల 178 మంది రైతులు 30వేల 972 ఎకరాల్లో సేద్యం చేస్తున్నందుకు గాను 18 కోట్ల 58లక్షల35 వేల 913,

యాదగిరిగుట్ట మండలంలో 17 గ్రామపం చాయతీ పరిధిలో 14వేల 240 మంది రైతులు 28వేల 307 ఎకరాల్లో సేద్యం చేస్తున్నందుకు గాను 16 కోట్ల 98 లక్షల 44 వేల218 రూపా యల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి నట్లు అధికా రులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు.

జిల్లా వ్యాప్తంగా 325 గ్రామాల పరిధిలో 2లక్షల81వేల 464 మంది రైతులు ఆరు లక్షల 6వేల 669 ఎకరాల్లో భూములను సేద్యం చేస్తున్నందుకు రైతు భరోసా కింద ప్రభుత్వం 363 కోట్ల 99 లక్షల 40వేల 67 రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటున్నట్లు ప్రభుత్వాన్ని పంపిన నివేదికల్లో అధికారులు పేర్కొన్నట్లు సమాచారం.

## చివరి రోజు 18 మంది నామినేషన్లు దాఖలు

(మొదటి పేజీ తరువాయి..)

దాఖలు చేసినట్లు వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం నామినేషన్లు దాఖలు చేసిన వారిలో భారతీయ జనతా పార్టీ తరఫున పులి సరోత్తమ్ రెడ్డి 2 సెట్ల నామినేషన్ దాఖలు చేశారని, లింగిడి వెంకటేశ్వర్లు ప్రజావాణి పార్టీ తరఫున 2 సెట్లు నామినేషన్లు దాఖలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా ఏక్తా పార్టీ తరఫున బందారు నాగరాజు 1 సెట్ నామినేషన్ దాఖలు చేశారని వెల్లడించారు. దామెర బాబురావు, ఏలే చంద్రమోహన్, పింగిలి శ్రీ పాల్, ఎస్. సుందర్రాజు, పూల రవీందర్, డాక్టర్ కొల్లిపాక వెంకటస్వామి, తలకోల పురుషోత్తం రెడ్డి లు స్వతంత్ర అభ్యర్థులుగా ఒక్కొక్కరు 2 సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా, కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, తాటికొండ వెంకట రాజయ్య, పన్నాల గోపాల్ రెడ్డి, గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, జెట్టి శంకర్ ,బందారు నాగరాజు, గంగిరెడ్డి కోటిరెడ్డి, తండు ఉపేందర్లు స్వతంత్ర అభ్యర్థులుగా ఒక్కో నామినేషన్ దాఖలు చేసినట్లు ఆమె వెల్లడించారు. సోమవారం మొత్తం (18) మంది అభ్యర్థులు( 27) నామినేషన్లు దాఖలు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.



## మార్పు రాకుంటే చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి..)

తప్పవని, ఇదే చివరి హెచ్చరికన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రిన్సిపల్ పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని, విధులకు రాకుండా ముందస్తు అటెండెన్స్ రిజిష్టర్ లో సంతకాలు చేస్తున్నారని, శానిటేషన్ సరిగ్గా లేకపోవడంతో విద్యార్థులకు స్నానం చేస్తే ఎలర్జీ వస్తుందని, విద్యార్థులకు అందించే కూరగాయలు బాగా లేవని, నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని తమ దృష్టికి విద్యార్థులు తీసుకువచ్చారని తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా కోతుల బెడద విపరీతంగా ఉందని విద్యార్థులు తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. కోతుల బెడద తొలగించే విధంగా పాఠశాల చుట్టూ సోలార్ ఏర్పాటుకు, విద్యార్థులకు అవసరమయ్యే గదులు, మరుగుదొడ్ల కొరత లేకుండా ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులతో శానిటేషన్ నిర్వహిస్తామని తెలిపారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. చదువుపై దృష్టి సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ కోసం బ్యాంకు అధికారులు తీసుకున్న ప్రాసెసింగ్ ఫీజు రూ.100 తీసుకున్నారని కలెక్టర్ దృష్టికి తేవడంతో వెంటనే బ్యాంక్ మేనేజర్ కు ఫోన్లో మాట్లాడి విద్యార్థులకు ఫ్రీగా అకౌంట్లు ఇవ్వాలని వారి వద్ద వసూలు చేసిన 100 రూపాయలు తిరిగి చెల్లించాలని మేనేజర్ కు సూచించారు. ఆయన వెంట ఆర్డీవో వి.శేఖర్ రెడ్డి, తాసిల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో భూక్యా యాకూబ్ నాయక్, పంచాయతీ రాజ్ ఏఈ గాలయ్య, విద్యుత్ శాఖ ఏఈ కోటేశ్వర్ రావు, గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలను తీసుకెళ్లాలి : మౌనిక రమేష్‌గౌడ్

చౌటుప్పల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాల్సిన అవసరం యువజన కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్ అన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా చేపట్టిన విస్తృత ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని జైకేసారం, నేలపట్ల గ్రామాల్లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశాల్లో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేలా ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు బుర్ర శివ, పబ్బు శేఖర్, కార్యదర్శి గోస్ ఖాన్, మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, దొడ్డి శివశంకర్, మాదగోని శేఖర్, పబ్బతి వెంకటేశం, ఢిల్లీ శేఖర్‌రెడ్డి, పాలమాకుల నర్సింహా, మోట మహేందర్, అంతటి వెంకటేశం, గుండు దేవేందర్ తదితరులున్నారు.

# శివాలయం హుండీ లెక్కింపు

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10:**

హాలియా మున్సిపాలిటీ ఎడమ కాలువ వెంట ఉన్న శ్రీ శ్రీ శ్రీ పార్వతి సమేత జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సందర్భంగా ఆలయ అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు మాట్లాడుతూ స్వామివారి హుండీలో 26,780 రూపాయల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా శివరాత్రి ఉత్స వాలలో భాగంగా ఆలయంలో నిర్వహించే కార్యక్రమాలు , విధి విధానాల గురించి, ఆలయ అభివృద్ధి గురించి సమావేశం నిర్వహించి చర్చించారు. కార్య క్రమంలో గౌరవ అధ్యక్షులు ముజ్జ శ్రీహరి, అంకి శెట్టి రమేష్, పిల్లి తిరు పతయ్య, మంద నర్సిరెడ్డి, గౌరవ సలహాదారులు పిట్టల శంకర్, ప్రధాన కార్యదర్శి, వట్ర వెంకటరెడ్డి, పూజారి బైరుప్పల్ వినోద్, , కాకునూరు చిన్న నారాయణ, బందెలి సైదులు , పరకాల శ్రీనివాస్ రెడ్డి, పాల్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, కొమ్మనబోయిన చంద్రశేఖర్, న్యాయ అసలదారులు, పాండు నాయక్, జంపాల అనంతయ్య, అత్తులూరి పాపారావు, చిందే లక్ష్మణ్, బూడిద గోవిందు, నడ్డి బాలరాజు, నరేంద్ర



రావు గద్దె నాగరాజు, బైర్ యాదగిరి, బండి రమేష్, వడ్డే సతీష్ రెడ్డి హనుమంతరావు, చిట్టి మల్ల శివ, గంజి రాములు, తన్నీరు పుల్లయ్య, పుట్ట శ్రీను, దుర్గారావు, శివ నారాయణ, పొగడజు సైదాచారి, మల్లికార్జున, గంజి సాంబయ్య, కోట శ్రీను చౌదరి, బాలస్వామి, దామెర్ల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10:**



రైతులు కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ రిజిస్టర్ మురళి చారి అన్నారు. సోమవారం హాలియా వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో కొత్తపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కందులు పండించిన రైతులు దళారీల చేతులో మోసపోకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందేందుకు కొనుగోలు కేంద్ర ఏర్పాటు చేస్తున్నామని రైతులందరికీ సమాచారం ఇచ్చి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రచారం నిర్వ హించాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం సెక్రటరీ రావుల సత్యం, ఏవో సరిత, మార్కెట్ సెక్రటరీ వెంకట్ రెడ్డి, ఏఈఓ కళ్యాణ్, సజ్జల రఘుపతి రెడ్డి షేక్ గౌస్ కోట నాగిరెడ్డి సత్యనారాయణ సంగం సిబ్బంది శంకర్, జానకి రాములు, శ్రీనయ్య, ముత్తయ్య , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బత్తుల జ్ఞానేశ్వర్ మృతి బాధాకరం

**మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**కొండమల్లేపల్లి, ప్రభాత వార్త ఫిబ్రవరి 10:**

కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన బత్తుల జ్ఞానేశ్వర్ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం కొండమల్లేపల్లిలో జ్ఞానేశ్వర్ చిత్రపటానికిపూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులకు ఆయన పరా మర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......జ్ఞానేశ్వర్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థించారు.జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట కేసాని లింగా రెడ్డి,యువజన విభాగం మండల అధ్యక్షుడు రమావత్ తులిసిరామ్, సత్యం, జోహార్ లాల్, వెంకటయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# పులిచెర్ల గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి ఎస్సీకి కేటాయించాలి

**పెద్దవూర, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

పులిచెర్ల గ్రామపంచాయతీని ఇప్పుడు జరగబోయే పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థి స్థానానికి ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ కల్పించాలని పెద్దవూర మండల తాహాసిల్దార్ సరోజ పావని కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గ్రామ పంచాయతీ ఏర్పడిన నుండి ఇప్పటివరకు ఎస్సీ సామాజిక వర్గానికి సర్పంచి స్థానానికి రిజర్వేషన్ కల్పించలేదు. ఈసారైనా మాకు అవకాశం కల్పించాలని మండల ఉన్నతాధికారులైన తాసిల్దార్ మరియు ఎంపీ డీవోలకు మా సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ



కార్య క్రమంలో మాజీ ఎంపీటీసీ బుడిగపాక నాగేంద్ర లక్ష్మయ్య,తాజా మాజీ వార్డ్ మెంబర్ బుడిగపాక సత్యనారాయణ,తాజా మాజీ వార్డ్ మెంబర్ జిల్లా కొండల్, బొల్లంపల్లి వెంకన్న, బుడిగపాక రామకృష్ణ పాల్గొన్నారు.

# షేక్ మహబూబ్ ను పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని గుమ్మడవల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ స్వర్గీయ షేక్ జహంగీర్ తండ్రి షేక్ మహబూబ్ కుటుంబ సభ్యులతో కలిసి మండల కేంద్రంలో నివాసం ఉంటున్నారు. గత వారం రోజుల నుండి గుండె సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారన్న విషయాన్ని తెలుసుకొన్న దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలంపల్లి నరసింహ, గుమ్మడవల్లి మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు మారం రవీందర్ రెడ్డి లు సోమవారం షేక్ మహబూబ్ ను వారి గృహంలో కలిసి పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చారు. ఎలాంటి ఆందోళన చెందకుండా ఆరోగ్యాంగా ఉండాలని భుజం తట్టి ధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం షేక్ మహబూబ్ ను వారు కొంత ఆర్థిక సహాయం అందించి అయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారివెంట గుమ్మడవల్లి మాజీ సర్పంచులు పంగ మల్లయ్య యాదవ్, బోడ యాదయ్య యాదవ్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసిలు బొడ్డుపల్లి సైదులు, ఇస్లావత్ శంకర్ నాయక్, బచ్చునబోయిన యాదయ్య యాదవ్, బచ్చునబోయిన శ్రీనివాస్ యాదవ్, మూడావత్ మంగ్యా నాయక్, మొహినొద్దీన్, ముస్తఫా, ఫయాజ్, మగ్బూల్, ఇర్షాద్, ఇలియాజ్ వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.



## నేరాలు-దారుణాలు

# వ్యక్తి అదృశ్యం కేసు నమోదు

**దేవరకొండ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**



పట్టణంలో శివాజీ నగర్ కు చెందిన వ్యక్తి సోమవారం ఉదయం అదృశ్యమయ్యాడు. సిఐ నరసింహులు తెలిపిన వివరాల ప్రకారం శివాజీ నగర్ కు చెందిన మహమ్మద్ ఇబ్రహీం (42) పండ్ల వ్యాపారం చేస్తూ జీవనం కొన సాగిస్తున్నాడు.ఉదయం 8.30 గంటల సమయంలో తన ఇంటి వద్ద నుండి ద్విచక్ర వాహనంపై స్థానిక బస్టాండు కు వచ్చి బైకును అక్కడ పార్కు చేసి భార్యకు ఫోన్ చేసి పిల్లలు జాగ్రత్త అని చెప్పి బైకు పెట్రోల్ ట్యాంక్ పై ఉండే కవర్లో సూసైడ్ లెటర్ రాసి ఎక్కడికో వెళ్లి తిరిగి రాలేదు. కొద్ది కాలంగా హరిలాలు అనే వ్యక్తితో ఆర్థిక సమస్యల తో బాధపడుతున్నట్లు అతడు రాసిన లెటర్ లో ఉందన్నారు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఇబ్రహీం ఆచూకీ తెలియకపోవడంతో అతడి భార్య పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఇబ్రహీం ఆచూకీ తెలిసినవారు 8712670154 ఫోన్ చేయాలని కోరారు.

# లెక్చరర్ల ప్రచారం

**నడిగూడెం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**



వచ్చే విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్లో ప్రవేశాల నిమిత్తం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు సోమవారం ప్రచారం నిర్వహించారు. ముందస్తు ప్రచారంలో భాగంగా నడిగూడెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థులను కలిసి కరపత్రాలను అందజేశారు. పదవ తరగతి పూర్తి కాగానే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో జూనియర్ కళాశాలలో చేరాలని కోరారు. కళాశాలలో ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కోర్సులను వివరించారు. వృత్తి విద్యా కోర్సులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ నాయక్, స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, లెక్చరర్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేటి నుండి బ్రహ్మోత్సవాలు

**నడిగూడెం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

మండలంలోని సిరిపురం గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీదేవి ,భూదేవి, సమేత శ్రీ రంగనాయక స్వామి పురాతన దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కమిటీ సభ్యులు ,చైర్మన్ తాళ్లూరి రమేష్ తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 11న అంకురార్పణ, ధ్వజారోహణం, 12న మాఘ పౌర్ణమి రోజు హోమముతో పాటుగా, రాత్రి స్వామి వారి కళ్యాణ మహోత్సవం ,13న స్వామి వారి బ్రహ్మోత్సవం ఊరేగింపు నిర్వహించనున్నట్లు చైర్మన్ రమేష్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలు తిలకించాలని కోరారు.

# ఓటర్ ముసాయిదా ఆవిష్కరణ

**మునగాల ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** మునగాల మండల ఓటర్ ముసాయిదా ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ దీన్ దయ్యాలు మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పిటిసి ఎలక్షన్లలో భాగంగా ఓటర్ల ముసాయిదా గ్రామపంచాయతీలో పొందుపరుస్తున్నట్లు చెప్పారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో నోటీస్ బోర్డ్ పై కొత్త పాత నమోదైనటువంటి ఓటర్లు పూర్తిస్థాయిలో పొందుపరచడం జరుగుతుందన్నారు.అభ్యంతరాలు ఉన్నట్టయితే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్ వివిధ గ్రామపంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల్లో పడకేసి పడుకున్న పంతులు

**ఇద్దరు పిల్లలే కదా చేసేదే ముందంటూ నిర్లక్ష్య సమాధానం**

**ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్**



**అనంతగిరి ఫిబ్రవరి 09 ప్రభాత వార్త:** పిల్లలు ఎటుపోయినా పర్వాలేదు.పాఠాలు చెప్పాల్సిన పనీ లేదు.అసలు అలాంటి ఇబ్బందేమీ ఉండదనీ మండలంలోని కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాలలో ఈ పరిస్థితి విద్యా బోధన పట్ల ఉపాధ్యాయుడికి ఉన్న అంకుటిత పట్టుదలకు సాక్ష్యంగా నిలుస్తోంది పూర్తి వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని కొత్త గూడెం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు సెలవపై వెళ్ళగా స్కూల్ పర్యవేక్షణ బాధ్యతలను గోండ్రియాల ప్రైమరీ స్కూల్ హెచ్ఎం గా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ కు అప్పగించారు.కాగా పాఠశాలలో ఉన్నది ఇద్దరు విద్యార్థులు ఇంకేముంది సారు మధ్యాహ్నం భోజనం భుజించి హాయిగా పాఠశాలలో పడకేసుకొని పడుకున్నారు.దీనిపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆ ఉపాధ్యాయుడు మిట్ట మధ్యాహ్నం పాఠాలు చెప్పాల్సింది వదిలేసి హాయిగా రాజులా నిద్ర పోతున్నాడనీ. వార్త ప్రతినిధికి సమాచారం చేరి వెళ్ళేసరికి సైతం పంతులు మంచి నిద్రలో లీనమై ఉన్నాడు.ఏంటి సార్ మిట్ట మధ్యాహ్నం పిల్లల్ని గాలికి వదిలేసి పడుకుంటున్నారని అడిగితే ఇద్దరు పిల్లలే కదా అందులోనూ ఈ పాఠశాల ఉపాధ్యాయుని నేను కాదు కదా పెద్ద వయసు వాడిని అలా నిద్ర వచ్చేసిందని ఈజీగా తన తప్పేమీ లేనట్లు కొంత కాలంగా చేస్తున్న పనిని ఉన్నది ఉన్నట్లు ఆ ఉత్తమ ఉపాధ్యాయుడు బదులిచ్చాడు. పిల్లలు మంచి, చెడు ఏదైనా స్కూల్ నుంచే నేర్చుకుంటూ ఉంటారు. స్కూల్లోనే ఉపాధ్యాయులు సైతం పిల్లలకు క్రమ శిక్షణ, మంచి,చెడ మార్గనిర్దేశం చేస్తారు.అందుకే సమాజం కూడా ఉపాధ్యాయులను ఎంతగానో గౌరవిస్తుంది. అలాంటి ఉపాధ్యాయులే దారి తప్పి ప్రవర్తిస్తే పిల్లలకు రోల్ మోడల్ గా ఉండాల్సిన వారు పాఠశాలలలోనే తప్పుగా ప్రవర్తిస్తే విద్యార్థుల పరిస్థితి ఏమిటి గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థులు గాలికి వదిలేసిన ప్రధానో పాధ్యాయుడు సుధాకర్ పై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. లక్ష్యం నీరుగారుతోంది ప్రభుత్వం నాణ్యమైన విద్యనందించేందుకు కోట్ల రూపాయలు వెచ్చించి విద్యార్థులను తీర్చి దిద్దేందుకు రూ.లక్షల్లో జీతాలిచ్చి ఉచిత విద్యను అందిస్తుంటే ఇలాంటి ఉపాధ్యాయుల వల్ల భష్టు పట్టి పోతుందని పలువురు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరుకు ఇది అద్దం పడుతోంది.జీతాలు తీసు కుంటూనే కనీసం విద్యాబోధన అందించక పోవడం మండలంలో చర్చనీయాంశంగా మారింది.

## కరాటేలో నడిగూడెం గురుకుల బాలికల ప్రతిభ

*నడిగూడెం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:*

హైదరాబాద్ లో సరూర్నగర్ స్టేడియంలో జరిగి న నాలుగో వ జాతీయ స్థాయి ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికలగురుకుల పాఠశాల బాలికలు కరాటే కుంగ్ ఫు ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటుకున్నారు. కటా విభాగంలో సిహెచ్.. రిసోనా అండర్ 12 విభాగంలో గోల్డ్ మెడల్, బి. చరిష్మా అండర్ 12 విభాగంలో గోల్డ్ మెడల్, డి. పవిత్ర అండర్ 13 విభాగంలో సిల్వర్ మెడల్, టీ. రోహిత అండర్ 13 విభాగంలో సిల్వర్ మెడల్ సిహెచ్.నందిత అండర్ 12 విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు.ఈ పథకాలు సాధించిన విద్యార్థులను సినీ హీరో భానుచందర్, సినీ హీరో గౌతమ్ కృష్ణ విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా చదువుతోపాటు ఇలాంటి ఆత్మ రక్షణ విద్యలు నేర్చుకోవాలి అని కోరారు .ఈ జాతీయ స్థాయి పథకాలు సాధించిన విద్యార్థులను గురుకుల స్కూల్ ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి,




వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సునీత, ఉపాధ్యాయులు విద్యార్థులను సోమవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ క్రాంతి కుమార్ మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు కరాటే కోచ్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న సమాజంలో ఆడపిల్లలు తమకి తాము కాపాడుకోవడం కోసం కరాటే కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్స్ ఆత్మ రక్షణ విద్యలు నేర్చుకునే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. బాలికలు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఈత దశలోని పంట పొలాలను శాస్త్రవేత్తలు పరిశీలన

*మునగాల ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



ఈత దశలో ఉన్న పంట పొలాలను శాస్త్రవేత్తలు సోమవారం పరి శీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాడువాయి వెంకట్రామా పురం గ్రామాలలో వరిలో త్వరగా పిలకలు వస్తున్నాయి అనే ఫిర్యాదు మేరకు కంప సాగర్ పరిశోధన కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు శ్రీధర్ సంధ్యారాణి వరి పొలాలను కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య, మండల వ్యవసాయ అధికారి రాజు తో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. యాసంగి లో వరిలో తల్లి కర్ర ముందుగా ఈణడానికి గల కారణాలు నవంబర్ 20 కంటే ముందుగా వరి నారుమడి చల్లడం ,ముదురు నారు అంటే 40 రోజులు దాటిన నారును నాటు వేయడం వల్ల సమస్య ఉత్పన్నం కావచ్చు అన్నారు.రైతులు వరి పొలం తయారు చేసేటప్పుడు అడుగు మందుతో పాటు సరిపడు యూరియా వేయకపోవడం వల్ల, భూమిలో పాస్పరస్ నిలువలు ఎక్కువగా ఉండటం వల్ల,చౌడు భూముల వలన, యాసంగి లో చలి తీవ్రత వలన, నీటి ఎద్దడి వలన, జింక్ పోషకాల లోపం వలన వాతావరణంలో మార్పుల వలన కొన్ని స్వల్పకాలిక రకాలలో ఫోటో సెన్సిటివిటీ వలన యాసంగిలో జరగవచ్చని తెలిపారు. నాటు వేసిన 40 నుంచి 45 మధ్యలో తల్లి పిల్ల కర్రలు ఈ ఈనే అవకాశం ఉందని తెలియజేశారు .వీటి నివారణకు యాసంగి లో స్వల్పకాలిక రకాలు వేసుకోవాలి అనుకుంటే డిసెంబర్ మొదటి వారంలో నారుమడి వేసుకోవాలని అన్నారు.నారు 20 నుండి 25 రోజుల నారును నాటు వేసుకోవాలని తెలిపారుతల్లి కర్రఈనటం గమనించినప్పుడు బూస్టర్ డోస్ గా ఎకరానికి 35 కిలోల యూరియా వేసుకోవాలనిసూచించారు. ఒకవేళ రైతులు రెండో సారి యూరియా వేయనట్లయితే ఒక బస్తా యూరియా వేసుకొని తర్వాత పది రోజులలో మరొక బస్తా యురియాతో పాటుగా 25 కిలోల పొటాష్ కూడా కలిపి వేసుకోవాలి అన్నారు జింకు లోపం లేకుండా ప్రతి యాసంగిలో ముడిజింక్ లు వేసుకోవాలని లేదా చిలామిన్ జింక్ ను రెండుసార్లు పిచికారి చేసుకోవాలని తెలిపారు ఒకవేళ నీరు లేక బెట్టకు గురైనట్లయితే స్వల్పకాలిక రకాలు ఇంకా త్వరగా అన్ని కర్రలు ఈని, కంకులు వేస్తాయని కావున ఎట్టి పరిస్థితుల్లో పొలం బెట్టకు గురికాకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భవాని రైతులు శివకృష్ణ, నాగయ్య, సైదులు, ఉపేందర్ రావు, రెగంటి అరవింద్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నడిగూడెం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:*

నేడు నడిగూడెం, సిరిపురం విద్యుత్ సబ్స్టేషన్ల పరిధిలో 11 కేవీ విద్యుత్తు లైనులకు అడ్డుగా ఉన్న చెట్టుకొమ్మలు తొలగించనున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీర్ సైదయ్య తెలిపారు. బృందావనపురం, వేణుగోపాలపురం, శ్రీరంగాపురం, చాకిరాల, కాగిత రామచంద్రపురం గ్రామాలలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయము కలగనున్నందున ప్రజల సహకరించాలని కోరారు.




## పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ.

*కోదాడ టౌన్ ఫిబ్రవరి 11 ప్రభాత వార్త.*




విద్యార్థి దశ నుండే పర్యావరణ, వాతావరణం పట్ల అవగాహన పెంచుకోవాలని మండల విద్యాధికారి ఏం డి సలీమ్ షరీఫ్ విద్యార్థులకు సూచించారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయలు నిర్యహించిన ర్యాలీ కార్య క్రమంలో పాల్గొని అయన మాట్లాడారు. పర్యావరణలో జరుగుతున్న మార్పుల కారణంగా జరుగుతున్న నష్టాన్ని నివారించి భావితరాలవారికి ఆరోగ్యకరమైన భవిష్యత్తు ఇవ్వవలసిన బాధ్యత అందరిమీద ఉందా న్నారు. ప్రతీ విద్యార్థి తన గ్రామాల్లాలో చెట్లపెంపకం ప్రాథన్యతాను వివరించి పచ్చధనాన్ని పెరిగాలా కృషి చెయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా జాతీయ ఆకుపచ్చ సైనిక దళం కార్యక్రమంలో భాగంగా 13 పాఠశాలలను ఏంపిక చేసినట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏంపిక చేయబడిన పాఠశాలలో పచ్చదానం, పరిశ్రభ్రత, కిచిన్గార్డెన్, ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి దేవరాజు ఉపాధ్యాయులు మార్కండేయ, బడుగుల సైధులు, కనకమ్మ, ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలి



**నడిగూడెం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్ కోరారు. ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేసే పార్టీ అభ్యర్థులను గెలిపించా లన్నారు. మండలంలో పార్టీని ముందు వరుసలో నిలపాలన్నారు. యూత్ కాంగ్రెస్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాన భూమిక పోషించాలన్నారు. అభ్యర్థుల గెలుపు ఓటమిలు యువతపైనే ఆధారపడి ఉందన్నారు. ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు.

## సాయి గాయత్రి లో ఘనంగా సైన్స్ ఫెయిర్

*మునగాల ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



మునగాల మండల కేంద్రం లోని సాయి గాయత్రి విద్యా లయాలు సైన్స్ ఫెయిర్ ఘనంగా నిర్వ హించారు . ఈ సందర్భంగా ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ పి.వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ దోహదపడుతుందన్నారు. పాఠశాలలోని వివిధ తరగతులకు చెందిన విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన నమూనాలను తీరుఅద్భుతంగా ఉందన్నారు . విద్యార్థులకు విద్యతోపాటు ప్రయోగాత్మకంగా చేసేందుకు ఉపాధ్యా యులు బోధించిన తీరు అభినంద నీయమన్నారు. సుమారుగా 100 నమూనాలను తయారుచేసి విద్యార్థులు అందరి మన్ననలు పొందా రన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్ పాఠశాల చైర్మన్ ఉషారాణి ఏవో ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు .

# కేంద్ర బడ్జెట్ పై సిపిఎం నిరసన ర్యాలీ

*బీబీనగర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోకేంద్ర బడ్జెట్ నిరసనగా మండల సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగాడి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగం తోపాటు విద్య, ఆరోగ్య సంక్షేమ రంగాలకు నిధులు కేటాయింపులు పెంచాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం ఎలాంటి అలోచన చేయలేదు అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు గిట్టుబాటు ధరల చట్టబద్ధత, దేశవ్యాప్త రైతు రుణమాఫీ కోసం గత ఐదు సంవత్సరాలుగా రైతులు అనేక రూపాల్లో ఉద్యమం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. మరో వైపు ఎరువులు సబ్సిడీ,పంట భీమా పథకాలకు కోతపెట్టి కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ప్రోత్సాహకాలు అందించేందుకు బడ్జెట్ లో సానుకూల దృక్పథం కనిపిస్తుంది అన్నారు. గ్రామీణ ఉపాధి



హామీ పథకం కు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. విద్య ఆరోగ్య రంగాలకు 10 శాతం నిధులు కేటాయింపులు చేయాలని కోరారు. అనంతరం ఇందిరా పార్క్ వద్ద జరిగే నిరసన కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సిఐటియు క్లస్టర్ నాయకులు కందాడి దేవేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, కెవిపిఎస్ మండల కార్యదర్శి మంద కిరణ్, రైతు సంఘం మండల నాయకులు రేసు రామచంద్రారెడ్డి, నాయకులు మేకల బాబు, డివైఎఫ్ఐ మండలనాయకులు మాదారం శివ,పొట్టశోభ,పొట్ట లక్ష్మీనరసమ్మ, పాశం బాలయ్య, పొట్టబాలరాజు తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేత

*బీబీనగర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*



మండలంలోని మక్త అనంతారం గ్రామానికి చెందిన బాత్క మధు, కొమ్ము గోపమ్మ కుటుంబాలకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంజూరు చేయించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సోమవారం ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ధర్నాబోయిన జంగయ్య, నాయకులు బాలబోయిన బాల నరసింహ్మా, దర్నబోయిన కిరణ్ తదితరులు ఉన్నారు.

## నేడు మేళ్లచెరువులో మై హోం ఆధ్వర్యంలో ఉచిత మెగా పశువైద్య శిబిరం

*మేళ్లచెరువు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ ప్రాంగణంలో సోమవారం జరిగిన సమావేశంలో జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరరావు, ఏజిఎం శ్రీనివాసరావులు మాట్లాడుతూ ఈనెల 11వ తేది మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల పశు వైద్యశాలలో ఉచిత మెగా వైద్యశిబి రం నిర్వహిస్తామని, రైతులు, గొర్రెలు, మేకల పెంపకందారులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పరిశ్రమ అధికారులు,పశువైద్య అధికారులు పా ల్గొన్నారు.

## రేవూరు ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీ మృతి

*మేళ్లచెరువు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



మండలంలోని రేవూరు గ్రామంలో సోమవారం గంగపాలెం బ్రిడ్జి సమీపం నుంచి వ్యవసాయ భూములకు తయారు చేస్తున్న ఫార్మేషన్ రోడ్డు పనుల్లో ఉపాధి హామీ కూలీ బెక్కం వీరయ్య (70) పని చేస్తూ చేస్తూనే అకస్మాత్తుగా మృతి చెందాడు. ఏపివో కన్నెకంటి శైలజ,ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్, కార్యదర్శి కాంఎ ాటివెంకటేశ్వర్లు వెంటనే సంఘటన స్థలానికి చేరి మృతునికి నివాళులరి ్పంచారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. గ్రామ పెద్దలు,మాజీ ప్రజా ప్రతినిధులు,బాధిత మృ తుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు.

## నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటి ఎన్నిక

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని పెంతకోస్తు చర్చి నందు సోమవారం నియోజకవర్గ పాస్టర్ ్స కమిటి సమావేశమై కొత్త కమిటిని ఎన్నుకున్నారు. సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రె.వ.జి.డేవిడ్‌రాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్, కార్యదర్శి రె.వ.మాతంగి పీటర్, ఇతర జిల్లా బాధ్యు ్య ల సమావేశంలో పాస్టర్ ్స ఫెలోషిప్ నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎని ్నక చేశారు. అధ్యక్షులుగా రెవ.మీసా దేవసహాయం, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు గా మనోజ్‌కుమార్, కరుణాకర్‌రెడ్డి,ఉపాధ్యక్షులుగా పోలకట్ల ధర్మయ్య, ప్రధాన కార్యదర్శిగా పాతకోటి దేవదానం,సహాయ కార్యదర్శులుగా జాషువా నాయక్,గోపిలు అ లాగే కోశాధికారులుగా పెదపంగ ఆమో స్,సాల మన్‌రాజు,గౌరవ సలహాదారులుగా శ్యాంసుందర్‌లను ఎంపిక చేసుకున్నారు. ఈ కార్య క్రమంలో పాస్టర్ సంఘం నాయ కులు జి. ఆర్.అ బ్రహాం,మేడిపాల్,రెమిడాల రూబెన్,బొక్క ఏలియ ాహరాజు ,యోషా యా,జలగం జేమ్స్,ఏర్పుల కిష్టోఫర్,జాన్ ప్రకాశ్,పాపగంటి హనోక్ పీటర్,పాత కోటి జాషువా,దానియేల్,తలకప్పల దయాక ర్.పాల్,మీసాల జేమ్స్,జాకబ్,దేవభిక్షం తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

*అడ్డగూడూరు, ఫిబ్రవరి 10*



అడ్డగూడూరు సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల నందు పనిచేయుటకు అతిథి అధ్యాపకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వీజీనా చౌదరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీటీ మ్యాథ్స్ పోస్టుల కోసం ఎమ్మెస్సీ మ్యాస్, బీఈడి అర్హత గల అభ్యర్థులు 7032814727 నంబర్ కు సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ వైద్య కేంద్రాల్లో కలెక్టర్ ఇలా త్రిపాఠీ ఆకస్మిక తనిఖీ

**డ్యూటీ లో లేని డాక్టర్లకు, స్టాఫ్ కు షో కాజ్ నోటీస్ ఇవ్వాలని ఆదేశం**

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



నల్గొండ జిల్లా మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి... సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. డెలివరీ వార్డు సహా ఇతర గదులను పరిశీలించారు. అంతకుముందు దామరచర్ల మండల కేంద్రంలోని పీహెచ్ సీని తనిఖీ చేశారు. 24 గంటల ఆస్పత్రిలో ఒక్కరే స్టాఫ్ ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. డ్యూటీ డాక్టర్, ఏ ఎన్ ఎం, ఆయుష్ డాక్టర్ ఎక్కడికెళ్లారని ఆరా తీసింది. రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం ఆస్పత్రిలో ఉండాల్సిన మెడిసిన్ స్టాకును పరిశీలించి స్టాక్ కు,లెక్కలకు పొంతన లేకపోవడం... కొన్ని మెడికల్ ఫ్రీజర్ లో నిత్యం శితలీకరణ లో ఉంచాల్సి ఉండగా నల్లగా ఫంగస్ చేరి ఉండటంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన డ్యూటీ డాక్టర్, సిబ్బందికి షోకాజ్ నోటీసులను ఇవ్వాలంటూ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆమె వెంట స్థానిక తహసీల్దార్ జవహర్ లాల్ నాయక్, పంచాయతీ కార్యదర్శి వాసుదేవ రెడ్డి ఉన్నారు.

# ఘనంగా వేణుగోపాలస్వామి అధ్యయన,బ్రహ్మోత్సవాలు

*నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని గోపలాయపల్లి వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయ వార్షిక అధ్యయన,బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతీ ఏటా చెర్వుగట్టు బ్రహ్మోత్సవాల ముగింపు దశలో ఈ ఆలయంలో ఉత్సవాలు ప్రారంభం కావడం ఆనవాయితీ. పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం 10 రోజుల పాటు భక్తుల సమక్షంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త కోమటిరెడ్డి మోహనరెడ్డి, ఆలయ మేనేజర్ అంబటి నాగిరెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తిచేశారు.గోముఖాకార పర్వతంపై ఆదిశేషు పడగ నీడన స్వయంభుగా వెలిసిన స్వామి వారి ప్రధానాలయంతో పాటు కొండపై గల ఇతర ఉపాలయాలు,ఆంజనేయ స్వామి, మూలస్వామి గుట్ట,రామలింగేశ్వర స్వామి ఆలయాలలో ఆధ్యాత్మిక శోభ వెల్లువెత్తుతున్నది.ఆయా ఆలయాలను తీరొక్క పుష్పాలు, విద్యుత కాంతుల దీపాలతో భవ్యంగా అలంకరించారు.

ఉత్సవ విశేషాలు: విష్ణుసహస్ర నామ పారాయణం,పారంభమయిన ఉత్సవాలలో భాగంగా ఈ నెల

11న ధ్వజారోహణం, గరుడముద్ద, చాత్మర అంకురార్పణ, దేవతాహ్వానం, 12న స్వామివారి ఎదురుకోళ్ళు,తిరుకల్యాణోత్సవం, హోమం, బలిహరణ,

13న హోమం,బలిహరణ ,గరుడ సేవ,

14న హనుమంతసేవ,15న గోపలాయపల్లి పురవీధుల్లో గ్రామోత్సవం, గుట్టపై రథోత్సవం,



16న చక్రతీర్థం, దోపోత్సవం,

17న శతకలశాభిషేకం, ధ్వజపట ఉద్వాసన, ఏకాంత, పవళింపు సేవలతో ఉత్సవాలు పరిసమాప్తి అవుతాయి. కాగా ఈ ఉత్సవాల్లో స్వామివారి తిర ుకల ్యాణోత్సవం, రథోత్సవం, దోపోత్సవానికి భక్తులు పెద్దసంఖ్యలో హాజ రవుతారు. హైదరాబాదు,సహ చుటు ్టప్రక్కల పలు ప్రాంతాల నుండి ఎక్కువ సంఖ్యలో భక్తులు తరలివస్తారు.

# ముగిసిన చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలు





**కోలాటాలతో స్వామి అమ్మవార్లను కొలుచుకున్న భక్తులు**

**మంగళహారతులతో స్వాగతం పలికిన గ్రామస్తులు**

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** అత్యంత వైభవంగా ఈ నెల 02 నుండి ప్రారంభమయిన తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వారి వార్షిక బ్రహ్మోత్స వాలు ఆదివారం నిర్వహించిన గ్రామోత్సవంతో ముగిసినవి. ఉదయం స్వామి అమ్మవార్లను గజవాహనంపై మేళతాళాలతో, డప్పు చప్పుళ్ళతో, శివసతులు, భక్తుల కోలాటాలతకు నుండి క్రిందకు తీసుకు వచ్చారు. గుడి నుండి మహిళలు కోలాటాలతో, ఛత్రచామరలతో నృత్యాలు చేస్తూ స్వామి అమ్మవార్లను చెర్వుగట్టు, ఎల్లారెడ్డిగూడెం గ్రామాలలో ఊరేగించారు. ఆది దంపతులు తమ ఇంటికి వచ్చారన్న భక్తి పారవశ్యంతో బిందెలతో నీరు పోసి మంగళహారతులు ఇచ్చి స్వామి అమ్మవార్లకు స్వాగతం పలికారు. తమను చల్లగా చూడాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారు గట్టు క్రింద ఆలయంలో పున: ప్రవేశించారు. శనివారం సాయంత్రం స్వామి అమ్మవార్లకు పుష్పోత్సవము, ఏకాంత సేవలు నిర్వహించారు. కార్యక్రమాలలో ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్. నవీన్, ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, ఆలయ సిబ్బంది ఇంద్రసేనా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వంశీ, నరేశ్ తదితరులు, అధికారులు, ఆలయ సిబ్బంది, అర్చకులు, గ్రామస్తులు మరియు భక్తులు పాల్గొన్నారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన జిల్లా యంత్రాంగం, ఆలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులకు, అనేక ప్రాంతాలనుండి వచ్చిన భక్తులకు ఆలయ కార్యనిర్వహణాధికారి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## కబడ్డీ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం

*చండూరు,10ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



నల్లగొండ జిల్లా పోలీస్‌శాఖవారి ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్–యువతేజం కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి కబడ్డీ పోటీల్లో గెలుపొందిన వారికి సోమవారం బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి చండూరు టౌన్, రెండవ బహుమతి ఇడికుడ, మూడవల బహుమతి కస్తాల గ్రామాలనికి చెందిన టీములు కైవసం చేసుకున్నాయి. .వీరికి చండూరు ఎస్ఐ ఎన్. వెంకన్నగౌడ్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేడు స్వామి వారి హుండీ లెక్కింపు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చిన హుండి ఆదాయం లెక్కింపును నేడు ఉదయం స్వామి వారి మహా మండపం నందు లెక్కించడం జరుగుతుంది. కావున దేవాలయ సిబ్బంది అందరూ అర్చకులు మరియు ఇతర సిబ్బంది విధిగా లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనాలని, అనుమతి లేకుండా ఎవరూ గైర్హాజరు అయినా వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొనబడతాయని ఆలయ కార్యనిర్వణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## స్వామి వారికి బంగారు నేత్రం బహుకరణ

*మునగాల ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

మునగాల మండల కేంద్రంలో రామలింగేశ్వర ఆలయంలో హరే రామ నామ సంకీర్తన 65 వ వార్షికోత్స సందర్భంగా ఆంజనేయస్వామి వారికి బంగారు నేత్రాన్ని అందించారు. గ్రామానికి చెందిన క్రీశేషులు పెనుగొండ విశ్వనాథం కుమార్తె అల్లుడు పబ్బిశెట్టి ఉదయ వీరలక్ష్మి ప్రసాదు దంపతులు స్వామివారికి బంగారపు నేత్రం ( అర తులం) రూ 45,000 విలువగల దానిని అధ్యక్ష కార్యదర్శులు తూముల. వీరస్వామి, గంధం అంజయ్య కోశాధికారి మరువాడ. శర్మ కు అందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు బోనాల వెంకటప్పయ్య, సైదారావు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో ప్రతిభ

*నడిగూడెం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:*



ఫిబ్రవరి 9 వ తేదీన రథ సప్తమి సందర్భంగా వ్యాస మహర్షి యోగ సొసైటీ వారు సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన శత సహస్ర సూర్య నమస్కారాల పోటీలో 25 సంవత్సరాల వయస్సు విభాగంలో నడిగూడెం మండల కేంద్రం కు చెందిన మొదటి ప్రయత్నంలోనే భాను ప్రసాద్ 852 సూర్య నమస్కారాలు చేసి మెరిట్ సర్టిఫికెట్ , మెడల్ సాధించి అందరిచే అభినందనలు పొందడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు సంతోషం వ్యక్త పరిచారు. భాను ప్రసాద్ ప్రస్తుతం పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతూ సూర్యాపేట లో ఉంటున్నాడు. తన ప్రతిభకు మిత్రులు, కుటుంబ సభ్యులు ,గ్రామస్తులు హర్శిస్తూ, అభినందనలు తెలిపారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



**కోదాడ ఫిబ్రవరి 10 , ప్రభాతవార్త :** రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటా చలం హెచ్చరించారు. సోమవారం మండల పరిధిలోని కాపుగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనికి నిర్వహించారు. హాజరు పట్టికను, ఓ పి నిర్వహణ, ఆస్పత్రి నిర్వహణ రికార్డులను తనీకి నిర్వహించారు. స్వల్ప లోపాలను గుర్తించి వైద్య సిబ్బందిని హెచ్చరించారు. ఐఎల్ఆర్ నిర్వహణ ను తనిఖీ చేసి, ఉష్ణోగ్రతలను పరిశీలించారు. ఐస్ ప్యాక్లను క్లీన్ చేసి పెట్టుకోవాలని తగినంత నీరు మాత్రమే ఐస్ ఫ్యాక్ లలో ఉంచాలని సూచించారు. నీటి సదుపాయాలను పరిశీలించారు. చికిత్స పొందుతున్న వారిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది రోగుల పట్ల అలసత్వం చేయకుండా వెంటనే చికిత్స అందించాలని తెలియజేశారు. అనంతరం పట్టణంలోని పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి అసంక్రమిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి చికిత్స అందిస్తూ ఎప్పటికప్పుడు వెంటనే ఆన్లైన్ ఎన్ సి డి చేయాలని ఆన్లైన్ రిపోర్ట్ వెంటనే ఆన్లైన్లో పొందుపరిచాలని లేనిపక్షంలో సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట డిప్యూటీ డిఎంహెచ్వో జయ మనోహరి, ఇతర వైద్య సిబ్బంది ఉన్నారు.




## చిన్నారులను ఆశీర్వదించిన మాజి ఎమ్మెల్యే

*చింతపల్లి,10ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం తీర్మలాపురం గ్రామానికి చెందిన గ్యార అమరేందర్, ప్రమీల దంపతుల చిన్నారులు అక్షిత, అక్షర, సాత్విక్‌ల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం మండల కేంద్రంలోని కెఎస్‌వి గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ బిఆర్‌ఎస్‌పార్టీ మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ నాయక్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఉజ్జిని కిషన్‌రావు, ఉజ్జిని కొండల్ రావు, పార్టీ నాయకులు పూల వెంకటయ్య, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మర్రిగూడ డిప్యూటి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కె.చంద్రశేఖర్

*మర్రిగూడ,10ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మర్రిగూడ డిప్యూటి తహసీల్దార్‌గా కె. చంద్రశేఖర్ బాధ్యతలను స్వీరించారు. నల్లగొండ ఆర్డీవో కార్యాలయం నుండి మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఇక్కడ డిప్యూటి తహసీల్దార్‌గా పనిచేసిన తారక రామన్ హైద్రాబాద్ రెవెన్యూ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న భూ సమస్యలు, ఇతరత్రా పెండింగ్‌లో ధరఖాస్తులు నేరుగా బాధితుడి ఫిర్యాదు తక్షణమే చర్యలు చేపట్టేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

## ఆనాటి జ్ఞాపకాల మధురిమలతో పూర్వ విద్యార్థులు

**...20 ఏండ్ల తరువాత అపూర్వ సమ్మేళనం**

**మునుగోడు,10ఫిబ్రవరి,ప్రభాతవార్త:** పాఠశాల స్థాయిలో ఆనాటి మధురమైన జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకుంటూ ఒకే వేదికపై మునుగోడు జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో చదువుకున్న 2005-06వ బ్యాచ్‌కు సంబందించిన పూర్వ విద్యార్థులు ఆనందపరవశంలో మునిగితేలారు. ఆదివారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో 20 ఏండ్ల తరువాత పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో ఉంటూ వివిద వృత్తులు, ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకుంటున్న తమ చిన్ననాటి స్నేహితుల స్థితిగతులు, యోగక్షేమాలు కుటుంబ సంక్షేమం గురించి ఒకరినొకరు ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. నాడు విద్య చెప్పిన గురువులను ప్రత్యేక ఆహ్వానితులను చేసుకొని తమ గురువులను సత్కరించు కున్నారు. ఈ కార్యక్రమంలో విద్యనేర్పిన గురువులు వెంకట్‌రెడ్డి, నారాయణ రెడ్డి, నళినిరంజన్, సునీత, రేణుక దేవి, రహీమ్, రమదేవి, వీరయ్యాయ, పూర్వ విద్యార్థులు గోలి శ్రీను, కంచర్ల సందీప్, యాసరాణి శంకర్, పందుల రవిశంకర్, పందుల స్వామి, ద్యివ భవాని, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎ గ్రూప్ నుండి అభివృద్ధి చెందిన కులాలను వెంటనే తొలగించాలి

**ఎస్సీ ఏ గ్రూప్ కి రిజర్వేషన్ 3 పెంచాలి**

**ప్రభుత్వాన్ని కోరిన బేడ బుడిగ జంగం నాయకులు**

**నకిరేకల్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



ఎస్సీ వర్గీకరణ లో భాగంగా ఏ గ్రూప్ లో చేర్చబడిన అభివృద్ధి చెందిన కులాలను వెంటనే తొల గించాలని బేడ బుడిగ జంగం రాష్ట్ర నాయకులు పర్వతం ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం నకిరేకల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశం లో పర్వతం ఆంజనేయులు మాట్లాడుతూ ఈ నెల 4 తేదిన తెలంగాణ ప్రభుత్వం శాసనసభ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి అమోదించడం సంతోషకరమని అయన అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాకారమయ్యేందుకు 30 ఏళ్లుగా పోరాడిన మందకృష్ణ మాదిగ కి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ ఏ గ్రూప్ లో అత్యంత వెనకబడిన కులాల తో పాటు,అభివృద్ధి చెందిన మాల ఉప కులాలను చేర్చడం చాలా దారుణమని అయన అన్నారు. ఎస్సీ ఏ గ్రూపులో చేర్చిన కులాలు విద్యా వైద్య పరంగా, ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర అణచివేతకు గురై అత్యంత వెనుకబడిన వి కావున ఏ గ్రూప్ కి రిజర్వేషన్ ను 3 శాతానికి పెంచాలని అన్నారు. ఇప్పటికీ పరీక్షలు జరిగి ఫలితాలు ఇవ్వాల్సి న టువంటి గ్రూప్ 1 2 నియామకాలలో ఎస్సీ వర్గీకరణ అమలుచేసి ఫలితాలు ప్రక టించాలని, రాబోయే ఉద్యోగాల నోటిఫికేషన్లలో రోస్టర్ విధానాన్ని మళ్లీ మొదటి నుంచి మొదలు పెట్టాలని అయన ప్రభుత్వాన్ని కోరారు.ఎస్సీ ఏ గ్రూప్ కి 1000 కోట్ల తో ప్రత్యేకమైన ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి బేడ బుడగ జంగం వ్యక్తిని కార్పొరేషన్ చైర్మన్ గా నియమించాలని అన్నారు. ఎస్సీ ఏ గ్రూపులో ఉన్నటువంటి ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల సాగు ఇవ్వాలని, ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రభుత్వ పథకాలలో బేడ బుడగ జంగం కులానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఉద్యోగాల భర్తీలో ప్రిఫరెన్సి ఎల్ ప్రయారిటీ విధానాన్ని తొలగించాలని అన్నారు. మ్యాని పేస్టో లో ప్రకటించిన విదంగా నే అంబేద్కర్ అభయ హస్తం పథకం క్రింద ప్రతి కుటుంబానికి 20 లక్షలతో స్వయం ఉపాధి కల్పించా లని ప్రభుత్వాన్ని కోరారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి మాకు న్యాయం జరిగే విధంగా చేయాలని అన్నారు.లేని పక్షం లో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు,ధర్నా కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బేడ బుడిగ జంగం నాయకులు చెలిమెండ్ల పద్మయ్య, శిరిశాల స్వామి,బాణాల వెంకన్న,కడమంచి వెంకటయ్య, నిడిగొండ రామచంద్రు, వానరాశి నారాయణ, వానరాశి వెంకన్న, వానరాశి బొందయ్య, వేముల బుచ్చయ్య, వేముల ఆంజనేయులు,వేముల యాదగిరి, కళ్లెం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**మండల వ్యవసాయ అధికారి బి పురుషోత్తం**

**కేతేపల్లి( నకిరేకల్) ప్రభాతవార్త ఫిబ్రవరి 10** సోమవారం కేతేపల్లి మండల పరిధిలోని కొప్పోలు మరియు తుంగతుర్తి గ్రామములలో ప్రస్తుత యాసంగిలో సాగుచేస్తున్న వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి బి.పురుషోత్తం సందర్శించటం జరిగింది. రైతులు ప్రస్తుత యాసంగిలో కంప సాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు సూచిస్తున్న విధంగా యాసంగిలో స్వల్ప కాలిక రకాలను ఎంచుకొని నారు పోసిన 20 25 రోజుల్లోనే నాట్లు వేసుకోవాలి గ్రామాలలో కొన్ని వరి పొలాలు ముందస్తుగా పొట్టకు రావటం గమనించటం జరిగింది.ముఖ్యంగా యాసంగి లో నవంబర్ 15 నుండి డిసెంబర్ 20 వరకు నారు పోయటానికి అనుకాలం.ఈ సమయం కన్నా ముందుగా నారు పోయటం వలన పిలక దశలో అధిక చలి తీవ్రత వలన పైరు సరిగా ఎదగాక తల్లికర్ర ముందుగా ఈనటం జరుగుతుంది. రైతులు చివరగా దమ్ము చేసినపుడు దీతిశి వేసిన తర్వాత యూరియా వేయక పోవటం వలన మరియు పొలాల్లో నిక్షిప్తమై ఉన్న భాశ్వరం నిల్వలు ఎక్కువగా ఉండటం వలన కూడా తల్లికర్ర ముందుగా ఈనడం జరుగుతుంది. నివారణ చర్యలు. తల్లికర్ర ఈనడం గమనించి



నట్లయితే బూస్టర్ డోస్ గా ఎకరానికి 3035 కిలోల యూరియాని వెంటనే వేసుకోవాలి. ఒకవేళ రైతులు రెండో దఫా యూరియా ఇప్పటివరకు వేయ నట్లయితే వెంటనే రెండవ మరియు మూడవ ధఫా యూరియాతో కలిపి వేసుకోవాలి. అలాగే నాటిన పొలంలో జింక్ లోపం ఉన్నట్లయితే వెంటనే రెండు గ్రాముల జింక్ సల్ఫేట్ లీటర్ నీటిలో కలిపి పది రోజుల్లో రెండూ మార్లు పిచికారీ చేసుకోవాలి. కార్యక్రమంలో రైతులు వల్లపు మల్లయ్య, అలకుంట్ల బుచ్చయ్య,సోమయ్య మరియు లీతివీ పురుషోత్తం పాల్గొన్నారు.

# విజేతలకు ట్రోఫీ, నగదు బహుమతులు అందజేత

***చిట్యాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :***

గ్రామీణ స్థాయిలో యువకులు క్రీడల పట్ల ఆసక్తి కనబర్చి రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చాలని చిట్యాల ఎస్ఐ నకిరేకంటి ధర్మా అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మిషన్ పరివర్తన్ యువతేజం కార్య క్రమంలో భాగంగా చిట్యాల మండల కేంద్రంలో యువకులకు నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలు ఆదివారంతో ముగిశాయి. పోటీల్లో ప్రథమ విజేతగా నిలిచిన ఆరెగూడెం జట్టుకు రూ.5వేలు, ద్వితీయ విజేత వెంకటా పురం జట్టుకు రూ.2500, తృతీయ స్థానంలో నిలిచిన పెద్దకాపర్తి జట్టుకు



రూ.1500 నగదుతో పాటు ట్రోఫీని ఎస్ఐ అందజేశారు. ఈకార్యక్రమంలో పీఈటీ రాము, పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

# కుమ్మరి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**చిట్యాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** కుమ్మరి సంఘం రాష్ట్ర, జిల్లా నాయకుల ఆధ్వర్యంలో రూపొందించిన ఆంగ్ల నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను చిట్యాల మున్సిపాలిటీలోని భవాని కుమ్మరి సంఘం భవనం వద్ద ఆసంఘం నాయకులు సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ కుమ్మరులు ఆర్థిక, రాజకీయ రంగాల్లో బల పడాలని, త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాణించా లన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తాడూరి చంద్రం, జిల్లా ఉపాధ్య క్షుడు కంభంపాటి సతీష్, భవాని కుమ్మరి సంఘం అధ్యక్షులు అరూరి సత్తయ్య, నాయకులు కంభంపాటి నరసింహ, అరూరి శ్రీనివాస్, కొలను చెల్మి శంకరయ్య, ఆరూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడిగా మసరం శ్రీనివాసులు

***చిట్యాల రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :***



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న మసరం శ్రీనివాసులు చిట్యాల మండల బీసీ ఉపాధ్యాయ సంఘం (బీసీటీయూ) అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈమేరకు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లమేకల వెంకయ్య ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన ఆసంఘం నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.




# మహిళా సమావేశంలో పాల్గొన్న గాజుల సుకన్య శ్రీనివాస్

***నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 10***



ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు ఆదేశాను సారం ఈరోజు మహబూబ్ నగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు వసంత అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మహిళా ముఖ్యుల సమావేశంలో పాల్గొని ప్రసంగించి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఇన్చార్జి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 10** నకిరేకల్ మండలం చందంపల్లి గ్రామానికి చెందిన పాలడుగు లచ్చయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కర్మకు హాజరై చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరా మర్శించి. నకిరేకల్ మండలం ఆర్లగడ్డ గూడెం గ్రామానికి చెందిన పిడుగు ప్రభాకర్ అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.. ఈ కార్యక్రమంలో పిఏ సి ఎస్ చైర్మన్నాగులవంచ వెంకటేశ్వరరావు మాజీ ఎంపీటీసీ గాథగోని కొండయ్య గౌడ్ బొజ్జ సుందర్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించిన గుడి చైర్మన్ బ్రహ్మదేవర పద్మ

***నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 10***

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల గీత మందిరానికి శ్రీ మాత్రే నమః సహస్రదుర్గ మన అమ్మసారే మనసారా కరంకోటి రమ నర్సింగ్ వాళ్ళ ఇంటి నుండి ఆరవ గ్రూప్ సభ్యులు అందరం కూడా కలసి గీత మందిరం లక్ష్మీదేవి అమ్మవారికి వాడు బియ్యం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కనకదుర్గ గుడి చైర్మన్ బ్రహ్మదేవుర పద్మ కమిటీ సభ్యులు రావిరాల కవిత వెంకటలక్ష్మి చల్ల రమ కాసర్ల లక్ష్మి రజిత సరిత లక్ష్మి ధనమ్మ విజయ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# బాధితుల సమస్యలను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 10** జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలో ని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు ఈ రోజు ఎక్కువగా భూ సమస్యలు ఫైనాన్స్ సమస్యలు భార్యాభర్తల మధ్య సమస్యలు రాగ బాధితుల ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు అలాగే డైలీ వర్క్స్ సైబర్ నేస్తం కి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన తొమ్మిది మంది బాధితులు ఫిర్యాదు చేయడం జరిగింది వీరిలో ఒక బాధితుడు అధిక వడ్డీ ఆశకు ఇన్వెస్ట్మెంట్ ఆఫ్ లో కొంత డబ్బు పెట్టుబడి పెట్టగా ఇతనికి కొంత డబ్బు ఇచ్చి ఆశ చూపించారు తద్వారా ఇంకా కొంత ఎక్కువ డబ్బులు పెట్టుబడి పెట్టగా వాటిని



తిరిగి ఇవ్వకుండా మోసపోయానని ఫిర్యాదు మరొక ఫిర్యాదు అమెజాన్ పే ద్వారా అతనికి తెలియ కుండా క్రెడిట్ కార్డుల ద్వారా ఐఫోన్ కొన్నట్లు డబ్బులు పోయాయని అంటూ ఒక ఫిర్యాదు బజాజ్ ఫైనాన్స్ అంటూ ఫోన్ కాల్ చేసి 2 లక్షల లోన్ ఆఫర్ ఉంది అంటూ ముందుగా కొంత డబ్బులు చెల్లించాలని చెప్పగా బాధితుడు డబ్బులు పంపగా ఎలాంటి లోన్ ఇవ్వకుండా మోసపోయానని ఒక బాధితుడు ఇంస్టాగ్రామ్ ఫేస్ ఎకౌంటు క్రియేట్ చేసి చెడుగా ప్రచారం చేస్తున్నారని ఒక ఫిర్యాదు చైన్ సిస్టం ద్వారా ముందుగా కొంత అమౌంట్ కట్టించుకొని మిగతా వారిని జాయిన్ చేయించాలని వాళ్ళు జాయిన్ అయ్యాక ఎవరికి ఇలాంటి అమౌంట్ ఇవ్వకుండా మోసం చేశారని వివిధ రకాలుగా బాధితులు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అధిక వడ్డీ ఆశ సులువుగా లోన్లు ఇప్పిస్తామంటూ చైన్ సిస్టం ద్వారా అధికంగా డబ్బు సంపాదించవచ్చు అంటూ సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోవద్దని పేర్కొన్నా రూ ఎవరైనా బాధితులు సైబర్ మోసాలకు గురి అయితే వెంటనే 1930 గాని https://www.cybercrime.gov.in గాని సమాచారం అందించాలని కోరారు ప్రతి సోమవారం 11 గంటల నుండి రెండు గంటల వరకు సైబర్ బాధితుల కొరకు డయల్ యువర్ సైబర్ నేస్తం అనే కార్యక్రమం ఉంటుందని మీ సమస్యలు తెలుసుకునుటకు ఫోన్ నెంబర్ 871 265 8079 కాల్ చేయగలరని తెలిపారు

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలి





నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**కట్టంగూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త** రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలను పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం కట్టంగూర్ మండల కేంద్రంలోని బీఎన్ గౌడ్ ఫంక్షన్ హాల్లో జరిగిన మండల టిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ అబద్దాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందన్నారు. అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు కోటలు దాటుతున్నాయని కానీ చేతలు మాత్రం గడప దాటడం లేదన్నారు. ఆ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఒక్క దాన్లో కూడా స్పష్టత లేదని, ప్రజలను మభ్యపెట్టుకుంటూ కాలం గడుపుతున్నారే తప్ప, ప్రజా పాలనలో ప్రజలకు ఒరిగేదేమీ లేదని చిరుమర్తి విమర్శించారు. తాజాగా జరిగిన ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు డిపాజిట్లు కూడా దక్కకుండా చేశారన్నారు. మిషన్ భగీరథతో నల్గొండ ఫ్లోరైడ్ గోస తీర్చిన నాయకుడు కేసీఆర్ అని, నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ రక్కసిని పారద్రోలింది కేసీఆర్ సర్కారేనని చిరుమర్తి పేర్కొన్నారు పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎకరంలోపు ఉన్న రైతుల సంఖ్య 22,55,181గా గుర్తించి రైతు బంధు అందించామని, కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు అంటూ, ఎకరం ఉన్న రైతులకు అంటూ ఇప్పటి వరకు 21,45,330 రైతులకే రైతు భరోసా వేసిందని, అంటే 1,09,851 మంది రైతులకు కోత విధించి రైతు భరోసా ఎగ్గొట్టిందని విమర్శించారు. రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది గోరంత, చెప్పుకునేది కొండంత అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో రైతుకు ఎకరానికి 17,500 చొప్పున బాకీ పడిందని, ఈ బాకీని, కోత పెట్టిన 1,09,851 మంది రైతులకు వెంటనే రైతు భరోసా వేయాలని చిరుమర్తి డిమాండ్ చేశారు.

### మళ్లీ కుల గణన చేపట్టాలి...

పూర్తిగా తప్పులు తడకగా మారిన కులగనను తక్షణమే తిరిగి చేపట్టాలని చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తాము చేసిన తప్పులు ఒప్పుకొని, ప్రజలకు క్షమాపణ చెప్పి కులగణన మళ్లీ చేయాలని డిమాండ్ చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్త శుద్ధి ఉన్న ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయాలని, లేకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ కి గుణపాఠం చెప్పాలని తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నరని, స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఏ సమయంలోనైనా వచ్చే అవకాశం ఉన్నందున పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఉన్నదని, తెలంగాణ రాష్ట్ర ప్రజల కేసిఆర్ ని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ హామీలు ఇచ్చి వాటిని అమలు చేయలేక ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయింది దన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే భవిష్యత్ అంతా మనదేనని, నకిరేకల్ నియోజవర్గంలో పార్టీ నాయకులు నిత్యం ప్రజల్లో ఉండాలని, ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ లుగా బరిలో నిలిచే అభ్యర్థులు ప్రజలతో మమేకం కావాలన్నారు. అత్యధిక స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకునేందు సమిష్టిగా పని చేయాలని పార్టీ శ్రేణులకు చిరుమర్తి పిలుపు నిచ్చారు. తాను అధికారం ఉన్నా, లేకున్నా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, టిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు రాజుల బుచ్చమ్మ, మాజీ ఎంపీటీసీలు ఎడ్ల పురుషోత్తం రెడ్డి, తవిడబోయిన భవాణీ, బీరెల్లి ప్రసాద్, గుండగోని రాములు, మంగదుడ్ల వెంకన్న, పెద్ది బాల నరసింహ గౌడ్, చెవుగోని జనార్దన్ గౌడ్, పనస సైదులు, బెల్లి సుధాకర్, నల్లమద సైదులు, అంతటి శ్రీను, రాచకొండ యాదయ్య, కళ్లెం నాగేశ్వరరావు, పోగుల సాయికుమార్, పోగుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

### సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేసిన డి ఆర్ డి ఓ

*నల్గొండ ప్రభాతవార్త ఫిబ్రవరి 10*





సోమవారం సరస్ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గత వారం రోజులుగా టీటీడీ కల్యాణ మండపంలో జిల్లా గ్రామీభివృద్ధి సంస్థ తరపున ఏర్పాటు [illegible] లలో అమ్మకాలు మరియు ప్రదర్శన లు చేపట్టడం దీళిదీవీ [illegible] తెల్పడం జరిగింది. చేనేత, పచ్చడ్లు , వన్ గ్రామ అర్నమెంట్స్, మట్టి పాత్రలు లాంటి వి మంచి అమ్మకాలు జరిగావని [illegible] నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాలు సభ్యులు తేల్పడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా మహిళలు చాలా అభివృద్ధి చెందుతారని [illegible]. దీళిదీవీ తెల్పడం జరిగింది. అదేవిధంగా స్టాల్స్ నిర్వహించిన వారికి మరియు ఆఫీస్ సిబ్బందికి దీళిదీవీ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్ర్యమంలో నాబార్డ్ డీడీఎం డీఎఫ్ ఓ [illegible]. డిపియం, ఏపీఎం, అడ్మిన్ అసిస్టెంట్స్ మరియు ఇతర సిబ్బంది హాజరు కావడం జరిగింది.

### పలువురి కుటుంబాలకు ప్రసన్న రాజ్ పరామర్శ



*కట్టంగూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని పలువురు కుటుంబాలను టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లగాటి ప్రసన్న రాజ్ సోమవారం పరామర్శించారు. అంబేద్కర్ నగర్ కాలనీ చెందిన ఏర్పుల యాదయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా అయనను పరామర్శించిన అనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఊట్కూరి నాగరాజు కుటుంబాలను పరామర్శించి, ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు వూట్కూరి ఏడుకొండలు. పిఏసియస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, జిల్లా నాయకులు మేకల రమేష్. గుండాల మల్లేష్ గౌడ్, రైతు విభాగం మండల అధ్యక్షులు చిట్యాల రాజిరెడ్డి, మేడి వెంకన్న, మాతంగి యాదయ్య, మేకల జనార్దన్, మేకల చిన్న ఈదయ్య, ఆడమయ్య,రాములు,యాదయ్య, అంజయ్య, .మేడి శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

*గరిడేపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన గరిడేపల్లి లో సోమవారం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది నిర్వహించే స్వామివారి కల్యాణానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతారు. ఈ ఏడాది కూడా స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ పెండెం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువ జాము నుంచే స్వామివారి కళ్యాణం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా వెంకటేశ్వర స్వామి అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణంలో భాగంగా ఎదుర్కోళ్ళ కార్యక్రమాన్ని ఉల్లాసభరితంగా భక్తులు నిర్వహించారు. స్వామివారి కల్యాణానికి ముందు ఉత్సవ విగ్రహాలను గ్రామంలో పురవీధుల గుండా మేళతాలలో తిప్పుతూ ఎదుర్కోళ్ళ ఉత్సవాన్ని నిర్వహించారు. స్వామివారి కల్యాణము అనంతరం ప్రత్యేక ఊరేగింపుని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, ఒరుగంటి శ్రీనివాస్,



పైడిమర్రి ప్రకాశం, ఎడ్ల అంజన్ రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి మేకపోతుల నాగయ్య, మేకపోతుల చంద్రశేఖర్, రావుల రాజీవ్, కొలిపాక కృష్ణ, బొంత అంజన్ రెడ్డి, సొంటి కన్నయ్య, ఉరుముల నవీన్, ఆలయ అర్చకులు పరాంకుశం బదిరి శ్రీనివాసాచార్యులు, సుదర్శన శ్రీనివాసాచార్యులు, రాజన్ ఆచార్యులుతో పాటు పలువురు గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్పు రాకుంటే చర్యలు తప్పవు

*రామన్నపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



మండలంలోని జనం పల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రాజా పనిలో మార్పు రాకుంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం ఆయన ఆకస్మికంగా గురుకుల పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని అటెండెన్స్, పలు రికార్డును, పరిసరాలను, మూత్రశాలలు, మరుగుదొడ్లను పరిశీలించారు. స్నానపు గదులపై ఉన్న సింటెక్స్ ట్యాంకులను పరిశీలించారు. సింటెక్స్ ట్యాంకులు అపరిశుభ్రంగా ఉండడంతో పాటు జెర్రీలు, పాకురు ఉండడంతో ప్రిన్సిపల్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా ఉన్నావని, మళ్లీ తనిఖీకి వచ్చేసరికి ఇలాగే ఉంటే చర్యలు తప్పవని, ఇదే చివరి హెచ్చరికన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రిన్సిపల్ పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని, విధులకు రాకుండా ముందస్తు అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు చేస్తున్నారని, శానిటేషన్ సరిగ్గా లేకపోవడంతో విద్యార్థులకు స్నానం చేస్తే ఎలర్జీ వస్తుందని, విద్యార్థులకు అందించే కూరగాయలు బాగా లేవని, నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని తమ దృష్టికి విద్యార్థులు తీసుకువచ్చారని తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా కోతుల బెడద విపరీతంగా ఉందని విద్యార్థులు తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. కోతుల బెడద తొలగించే విధంగా పాఠశాల చుట్టూ సోలార్ ఏర్పాటుకు, విద్యార్థులకు అవసరమయ్యే గదులు, మరుగుదొడ్ల కొరత లేకుండా ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో శానిటేషన్ నిర్వహిస్తామని తెలిపారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. చదువుపై దృష్టి సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ కోసం బ్యాంకు అధికారులు తీసుకున్న ప్రాసెసింగ్ ఫీజు రూ.100 తీసుకున్నారని కలెక్టర్ దృష్టికి తేవడంతో వెంటనే బ్యాంక్ మేనేజర్ కు ఫోన్లో మాట్లాడి విద్యార్థులకు ఫ్రీగా అకౌంట్లు ఇవ్వాలని వారి వద్ద వసూలు చేసిన 100 రూపాయలు తిరిగి చెల్లించాలని మేనేజర్ కు సూచించారు. ఆయన వెంట ఆర్డీవో వి.శేఖర్ రెడ్డి, తాసిల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో ఖాజ్య యాకూబ్ నాయక్, పంచాయతి రాజ్ ఏ ఈ గాలయ్య, విద్యుత్ శాఖ ఏఈ కోటేశ్వర్ రావు, గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై వాహనాల మళ్లింపు

### పార్కింగ్ స్థలాల ఏర్పాటురూట్ మ్యాప్ సిద్ధం

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*



తెలంగాణ రాష్ట్ర రెండవ అతిపెద్ద జాతర దురాజుపల్లి పెద్దగట్టు జాతర ఫిబ్రవరి 16వ తేదీ నుండి జరగనున్న సందర్భంగా జాతీయరహదారి 65 పై సూర్యాపేట జిల్లా పోలీస్ వాహనాల మళ్లింపు కు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగినదని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపినారు. జాతీయరహదారిపై వాహనాల మళ్లింపు, జాతరకు వచ్చే వాహనాల పార్కింగ్ స్థలాలకు సంభందించి రూట్ మ్యాపు లను సిద్ధం చేయడం జరిగినది అన్నారు. జాతర సందర్భంగా రోజు మూడు విడతల్లో 24 గంటలు పోలీసు బందోబస్తు నిర్వర్తిస్తాం అన్నారు. ప్రజలు , భక్తులు, వాహనదారులు పోలీసు వారి సూచనలు పాటిస్తూ సహకరించాలని అన్నారు. ఈనెల 16న తెల్లవారు జాము నుండి జాతీయ రహదారి 65 పై వాహనాల మళ్లింపు అక్షలు ఉంటాయి. వాహనాల మళ్లింపులను వాహనదారులు గమనించాలని కోరారు.పెద్దగట్టు జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం వాహనాల మళ్లింపు చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్ళు వాహనాలను నార్కట్ పల్లి వద్ద మళ్లించి నల్గొండ వైపు గా మిర్యాలగూడ, హుజూర్నగర్, కోదాడ మీదుగా విజయవాడ కు పంపడం జరుగుతుంది అన్నారు. విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్ళే వాహనాలను, కోదాడ వద్ద మళ్లించి హుజూర్నగర్, నేరేడుచర్ల, మిర్యాలగూడ, నల్గొండ, నార్కట్ పల్లి మీదుగా హైదరాబాద్ మళ్లించడం జరిగిందన్నారు. హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్ళే వాహనాలను టేకుమట్ల వద్ద జాతీయరహదారి 365 బీబీ మీదుగా వెళ్లాలి అని అన్నారు. కోదాడ, మునగాల, గుంపుల మీదుగా సూర్యాపేట పట్టణానికి వచ్చే ఆర్టీసీబస్సులు, ఇతర చిన్న ప్రజా రవాణా వాహనాలు ఎస్సార్ ఎస్పి కెనాల్ నుండి బీబిగూడెం వద్ద నుండి సూర్యాపేట పట్టణానికి పంపడం జరుగుతుంది. సూర్యాపేట పట్టణం నుండి కోదాడ వెళ్ళే ఆర్టీసీ బస్సులు, ప్రజా రవాణా వాహనాలు కుడ కుడ గ్రామం మీదుగా ఐలాపురం వద్ద ఖమ్మం జాతీయరహదారి మీదుగా రాఘవపురం స్టేజి నుండి నామవరం గ్రామం మీదుగా జాతీయరహదారి 65 పై గుంజలూరు స్టేజి వరకు మళ్లించి కోదాడ, విజయవాడ వైపుకు పంపించడం జరుగుతుంది. జాతరకు వచ్చు భక్తుల వాహనాల పార్కింగ్ నిమిత్తం పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సూర్యాపేట మీదుగా జాతర కు వచ్చే భక్తుల వాహనాలను జాతీయ రహదారి 65 మీద గల హెచ్ పి పెట్రోల్ బంక్ నుండి రాంకోటి తండాకు వెల్లు మార్గంలో వాహనాల పార్కింగ్ కు ద్విచక్ర వాహనాలను, కార్లు, ఆటోలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల కోసం పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశామన్నారు.గరిడేపల్లి, పెనపహడ్ వైపుగా జాతర కు వచ్చే భక్తుల వాహనాలను కల్వర్ట్ పాత కార్యాలయం వెనుక గల స్థలంలో భారి పార్కింగ్ స్థలం ఏర్పాటు. కోదాడ, మునగాల, గుంపుల వైపుగా జాతర కు వచ్చే భక్తుల వాహనాలను ఖాసింపేట గ్రామం వెల్లు మార్గంలో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మోతే, చివ్వెంల మీదుగా జాతరకు వచ్చే భక్తుల వాహనాలను చివ్వెంల మీదుగా మళ్లించి మున్యానాయక్ తండా వద్ద(గట్టుకు వెనకాల) పార్కింగ్ స్థలం కేటాయించడం జరిగిందన్నారు.


## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమునకు సోమవారం సందర్భంగా ఏకాద శ మహన్యాస పూర్వకరుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వాహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువ ర్ధనశ ర్మ,శివ ధనుంజయశర్మ,కూన్రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేడు గోపాలపురంలో గోపయ్య సమేత తిరుపతమ్మ ల కళ్యాణం

*హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని గోపాలపురం లో ని గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో మంగళవారం రాత్రి శాంతి కళ్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళ్యాణ కార్యక్రమంలో హుజూర్ నగర్ సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ లు పాల్గొని ప్రత్యేక పూజలు చేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జడ్జీలు సంయుక్తంగా ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు . అన్నదాన కార్యక్రమం రాత్రి 7 గంటలకు ప్రారంభ తతమవుతుందని కళ్యాణాన్ని పురస్కరించుకొని విశేషమైన పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. తిరుపతమ్మ భక్తులు ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా వారు కోరారు.

## అత్యంత వైభవంగా శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం

*రామన్నపేట, ఫిబ్రవరి10 ప్రభాతవార్త*



మండలంలోని సిరిపురం గ్రామంలో కొలువుదీరిన శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం ఆదివారం రాత్రి అత్యంత వైభవపేతంగా ఆలయ కమిటీ చైర్మన్ నాగమణిబుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణతో నిర్వహించారు. స్వామి వారి ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సాయంత్రం గణపతి పూజ, పుణ్యావాచనం, రక్షాబంధనం, అగ్ని ప్రతిష్టాపన, ద్వాజారోహణ, చతుర్వేద స్వస్తి, తీర్థప్రసాద ఘోష్టి కన్నుల పండువగ నిర్వహించారు. అనంతరం ఏబిఆర్ నాగమణి ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు. సోమవారం ఉదయం పరివార దేవతల మూల మంత్ర హోమములు చండీ హోమము రుద్రహోమం మహా పూర్ణాహుతి త్రిశూల స్నానం నిర్వహించారు.

## ఘనంగా శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం

*మేళ్లచెరువు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



మండలంలోని ప్రియానగర్లో వేంచేసియున్న శ్రీసీతా సమేత రామచంద్రస్వామి, లక్ష్మణ, హనుమా ఆలయంలో వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవముల కార్యక్రమాల్లో భాగంగా సోమవారం శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. వివిధ రకాల పుష్పమాలలతో స్వామివారికి, అమ్మవారికి అలంకరణ, పట్టువస్త్రాల సమర్పణ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకరబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, మంగళ హారతులు, నిత్య పూర్ణాహుతి, హనుమత్ వాహనసేవ, గ్రామోత్స వ ం, పల్లకీ సేవలు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, గుడిసేవలు, వి శేష అర్చనలు, పూజలు వైభవంగా జరిగాయి. చెరుకువాడ పద్మ వెంకటేశ్వరరావు దంపతులు పీటలపై ఆశీనులై కళ్యాణ కార్యక్రమాలను జరిపించారు.జనరల్ మేనేజర్ సీతారామిరెడ్డి దంపతులు,సెక్యూరిటీ డీజీఎం,ఆలయ సెక్రటరీ వెంకటేశ్వర్లు దంపతులు,భాస్కరాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, మారేపల్లి పవన్కుమారాచార్యులు,బొర్రా రాజగోపాలం,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల అధ్వర్యంలో..ఛలో ఇందిరాపార్క్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని నిరసిస్తూ ప్రజా సంఘాల అధ్వర్యంలో సోమవారం చేపట్టిన ఛలో హైద్రాబాద్‌లోని ఇందిరాపార్క్‌కు మిర్యాలగూడ నుండి భారీ సంఖ్యలో తరలివెళ్లారు. అనంతరం ఛలో ఇందిరాపార్క్‌కు వెళ్తున్నవాహనాలను రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మూడావత్ రవినాయక్‌లు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని, రైతులకు, నిరుద్యోగులకు, కార్మికులకు,మహిళలకు, వ్యవసాయ కార్మికులకు, పేదలకు బడ్జెట్‌లో ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. పంటలకు మద్దతు ధర చట్టం విషయంలో కేంద్రం పట్టించుకోవడం లేదని, రైతులను వ్యవసాయానికి దూరం చేసేందుకు కుట్రలు చేస్తుందని, కొత్త చట్టాలు తెచ్చి వ్యవసాయ పంటలనుకార్పొరేట్లకు అప్పగించేందుకు చూస్తుందన్నారు. పేదల



సంక్షేమాన్ని కేంద్రం విస్మరించిందని, కార్పొరేట్లకు రాయితీలు, పేదలపై బారువులు, పన్నులుమోపుతున్నారన్నారు. తక్షణమే కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్ని రంగాల్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అయా ప్రజా సంఘాల నాయకులు జగదీష్‌చంద్ర, రాగిరెడ్డి మంగారెడ్డి, అయూబ్, చౌగాని సీతారాములు, పోలేబోయిన వరలక్ష్మి, రామ్మూర్తి, బిక్షం, కోడిరెక్క మల్లయ్య, అరుణ, దేశిరాంనాయక్, వాడపల్లి రమేష్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు,వెంకన్న, నాగేశ్వర్‌రావు, శ్రీను, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు సోమన్న జన్మదిన వేడుకలు

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని ఐఎన్‌టియుసి కార్యాలయంలో సోమవారం ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్నజన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్)తో కలిసికేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. సోమన్నను డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, డిసిసి ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి బెజ్జం సాయి, ఎస్సీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాద్దుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గుండు నరేందర్, మాజీ ఎఎంసి ఛైర్మన్ బహునూతల నరేందర్‌లు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ



కార్యక్రమంలో ఎన్ఎస్‌పి ఐబిసి అధ్యక్షులు పెరిక వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు,మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్యయాదవ్, మండల ప్రధానకార్యదర్శి బొంగరాల కిరణ్,అంబటి రాము, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తూ గంజాయి తో సహా పోలీసు లకు పట్టుబడిన దివిస్ ఉద్యోగస్థులు

*చౌటుప్పల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

నిషేధిత గంజాయి తాగుతూ ఇద్దరు వ్యక్తులు పోలీసులకు పట్టుబడిన సంఘటన సోమవారం చౌటుప్పల్ లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని లింగోజీగూడెం గ్రామ శివారులో జాతీయ రహదారి 65 రోడ్ దగ్గర గల వంశీ రబ్బర్ కంపెనీ ప్రక్కనే ఉన్న టీ హౌస్ వెనుకాల ఓపెన్ ప్లాట్లకు వెళ్ళే దారిలో ఒక చెట్టు క్రింద కాగితాల రమేష్ (26) ప్రైవేట్ జాబ్ (దివిస్ కంపెనీ)లో పనిచేస్తూ లింగోజీగూడెం గ్రామం ఉంటున్నాడు. వల్లూరి వెంకటేష్ (26) ప్రైవేట్ జాబ్( దివిస్ కంపెనీ) లింగోజీగూడెంలో ఉంటున్నారు. ఇరువురు ఒక పాలిథిన్ కవర్ ను చేతిలో పట్టుకొని నిల్చోని ఉండగా పోలీసు వారికి అనుమానము వచ్చి, వారిని పట్టుకొని విచారించగ వారి వద్ద 50 గ్రాముల గంజాయి వారి వద్ద లభించింది. పోలీసు ఇద్దరి పంచుల సమక్షములో పంచనామా చేసి వారి వద్ద ఉన్న గంజాయిని, నేరస్తులను పట్టుకొని పోలీసు స్టేషన్ కు వచ్చి వారి పై కేసునమోదు చేసినట్లు సి ఐ మన్మధకుమార్ తెలిపారు.

## ట్రాన్సిట్ క్యాంప్ కు భూమిని కేటాయిస్తూ కలెక్టర్ ఉత్తర్వుల జారీ

*ఖమ్మం జనవరి 30, ప్రభాత వార్త:*

రఘునాథపాలెంలో ట్రాన్సిట్ క్యాంప్ కొరకు 1.5 ఎకరాల భూమిని కేటాయిస్తూ జారీ చేసిన ఉత్తర్వుల కాపీని గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో 141 బెటాలియన్ సి.ఆర్.పి.ఎఫ్. కమాండెంట్ నితీష్ ఠాకూర్ కు అందించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, సీఆర్పీఎఫ్ అధికారులు తదితరులు ఉన్నారు.

## జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నల్లగొండ మాజి శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సోమవారం కుటుంబ సమేతంగా, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజి ఛైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి,మాజి సర్పంచ్ మల్ల బాలకృష్ణలతో కలిసి రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో వర్ధిల్లాలని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థించామన్నారు.ఆలయ ప్రధానార్చకులు,అర్చక బృందం వారికి సామి వారి శేష వస్త్రాలను తీర్ధ ప్రసాదాలను, వేదాశీస్సులను అందించారు.కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ కార్పొరేటర్ బలరాం, రేగట్టే మహేందర్రెడ్డి ,మేరెడ్డి శ్రీనివాసరెడ్డి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## సేవాలాల్ జయంతి ఉత్సవాలు

*నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలోని ఎస్సీ ఎస్టీ సెల్ మరియు బంజారా విద్యార్థుల ఆధ్వర్యంలో ఈనెల 15వ తారీఖున శ్రీ సంతు సేవలల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వివిధ అంశాలలో ఈ నెల 13న పోటీలు నిర్వహించనున్నందున విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. డాక్టర్ డి సంధ్య, డాక్టర్ కే మాధురి,జి సరిత,కన్వీనర్ ఎస్సీ ఎస్టీ సెల్ లను సంప్రదించాలని తెలిపారు.విద్యార్థిని విద్యార్థులు ఈ నెల 12వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.




## నా పట్టా భూమి అక్రమించుకుంటున్నారు నాకు అత్మహత్య శరణ్యం

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



వ్యవసాయమే జీవనాధారంగా నాకున్న కొద్ది పాటి భూమిని అక్రమించుకొని అందులో ప్రభుత్వ క్రీడా ప్రాంగణం నిర్మించాలంటూగ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కావాలని మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని, దీంతో మానసిక వ్యధతో అత్మహత్య శరణ్యమంటూబాధిత మహిళ గుడిపాటి నారాయణమ్మ అందోళణ వ్యక్తం చేస్తూ సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు.అమె స్థానికంగా విలేకర్లతో మాట్లాడుతూ త్రిపురారం మండలం బొర్రాయిపాలెం రెవిన్యూ గ్రామ శివారులోని అల్వాల్‌పాడ్ గ్రామపంచాయతీలో గల సర్వే నెంబర్ 271లో నారు పేరుతో పట్టా ఉండి నాకు పూర్తి యాజమాన్య, అనుభ హక్కులు కలిగిన య1-30ల పట్టా భూమినిగ్రామానికి చెందిన కొందరు అక్రమంగా, దౌర్జన్యంగా తాను సాగు చేసుకుంటున్న సదరు భూమిలోకి ప్రవేశించి నన్ను నా కుటుంబాన్ని తీవ్ర ఇబ్బందులకుగురి చేస్తున్నారన్నారు. దీనిపై పలుమార్లు అధికారులను కలిసిప్పటికీ ఫలితం లేకపోగా మండలస్థాయి అధికారులు తనకు ఎలాంటి నోటీసులుఇవ్వకుండా అ భూమిలో మొక్కలు నాటారన్నారు. అధికారులు స్పందించకుంటే న్యాయస్థానాలను అశ్రయించినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు.ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తమ వద్ద గల పూర్తి అధారాలను పరిశీలించి తనకు న్యాయం కోరారు.

## ముసాయిదా ఓటర్ జాబితా ప్రదర్శన ఎండిఓ రమేష్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



రాష్ట్ర ఎన్నికల సంఘం అదేశాల మేరకు రెండవ సాధారణ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మండల, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గంముసాయిదా ఓటర్ జాబితాను సోమవారం అడవిదేవులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ మాతంగి రమేష్ ప్రదర్శించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గ నిర్దేశాల మేరకు నిర్థేశిత షెడ్యూల్ ప్రకారం మండలంలోని ఎంపిటిసిలకు సంబంధించిన ఓటర్లు గల ముసాయిదా ఓటర్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఈనెల 13లోగా తమ కార్యాలయంలో అధారాలతోసమర్పించాలని, ఈనెల 14న అభ్యంతరాలపై ఉన్నతాధికారుల అదేశాల మేరకు నిర్ణయం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు అమీర్‌అలీ, సీనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, సిఓ ఉమమహేశ్వర్‌రావు, కార్యాలయ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి

*నేరేడుచర్ల ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామపంచాయతీ పరిధిలోని చారిత్రాత్మక సోమప్ప దేవాలయంలో ఈనెల 26న మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే మహోత్సవాలకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని నేరేడుచర్ల తాహసిల్దార్ సురగి సైదులు కోరారు, ఆయన సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమప్ప దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో ఆయా శాఖల అధికారులకు సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా దర్శనం జరిగేవిధంగాఏర్పాట్లుచేయాలన్నారు, తాగునీరు పారిశుద్ధం వైద్య సదుపాయం కల్పించాలని పేర్కొన్నారు, ఎంపీ ఓ హరి సింగ్ మాట్లాడుతూ 20 మంది పారిశుద్ధ సిబ్బందిని నియమించి ఆలయ పరిసర ప్రాంతం లో చెత్తాచెదారం లేకుండాచర్యలుతీసుకుంటామన్నారు, పెంచికల్ దిన్న ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సౌమ్య మాట్లాడుతూ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని, 108 వాహనాన్ని కూడా అందుబాటులో ఉండే విధంగా సమాచారం ఇస్తామన్నారు, ట్రాఫిక్ కు అంతరాయం కలవకుండా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి నియంత్రిస్తామని హెడ్ కానిస్టేబుల్ మురళి



తెలిపారు, భక్తులకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు ఏర్పాట్లు చేస్తామని ఆయా శాఖల అధికారులు పేర్కొన్నారు, ఈ సమావేశంలో ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, డిప్యూటీ తాహసిల్దార్ మోనిక, ట్రాన్స్ కో ఎఇ పందిరి శ్రీనివాస్, దేవాదాయ శాఖ ఈవో మృత్యుంజయ శాస్త్రి, ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాస శాస్త్రి, తాహసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ చంద్రమ్మ, సోమవరం బూర్గుల తండా కార్యదర్శులు రమేష్, స్వరూప, తదితరులు పాల్గొన్నారు

# నిబంధనలకు విరుద్ధంగా టోల్ వసూళ్ల ను నియంత్రించాలని ధర్నా

*నేరేడుచర్ల ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామ శివారులోని టోల్ గేట్ యాజమాన్యము నిబంధనలకు విరుద్ధంగా స్థానికుల వద్ద వసూలు చేస్తున్న టోల్ రుసుమును నియంత్రించాలని సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు,ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ టోల్ గేట్ ఏర్పాటు చేసిన నాడు అప్పటి యాజమాన్యం ప్రజాప్రతినిధులు స్థానికులకు టోల్ ఫీజ్ ఉండదని బహిరంగంగా ప్రకటించారని, ఇప్పుడు నిబంధనలకు వ్యతిరేకంగా, ప్రవర్తిస్తూ స్థానిక ప్రజానీ కానికి, రాజకీయ నాయకులకు ప్రజా ప్రతినిధులకు, వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్న టోల్ గేట్ యాజమాన్యం పై తగు చర్యలు తీసుకోవాలని, టోల్ గేటుకు 20 కిలోమీటర్ల పరిధి మేరకు ఉచిత వాహన ప్రయాణ సౌకర్యం కల్పించేంతవరకు ఉద్యమిస్తామని, తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నాలు చేయాలని లేని యెడల ఈనెల 15వ తేదీ నుంచి సిపిఐ పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడుతామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఊదర వెంకన్న ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్మరాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ , యువజన సమాఖ్య నాయకులు నక్క వెంకట్, జాన్ సైదా, జాన్ మహమ్మద్, కరిష్మా, హస్మ, శైలజ పాల్గొన్నారు

# రామాలయంలో వైభవంగా పరమ పదోత్సవం

*హుజూర్ నగర్ టౌన్ ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:*

హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో అధ్యయనోత్సవాలలో భాగంగా సోమవారం అధ్యయనోత్సవాల్లో భాగంగా మూడవ రోజు ప్రాతఃకాలంలో పల్లకి సేవ జరి గింది. నమ్మాళ్వార్లను పల్లకిలో వేంచేసి దేవాలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఆలయంలో భద్ర పీఠంపై నమ్మా ళ్వార్లు వేంచేసి షోడషోపచార పూజలను అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ప్రధాన అధ్యాపకులు శ్రీ మాన్ బదరీ నారాయణా చార్యులు నమ్మా ళ్వార్ల వైభవాన్ని, పరమ పదో త్సవ ప్రాముఖ్యతని భక్తులకు వీనుల విందుగా చక్కగా వివరిం చారు. తి తి దే ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ తిరుప్ప వై ప్రచా రకులు ముడుంబై దామోదరా చార్యులు పాడిన ఆళ్వారు కృప సేయవే కీర్తన భక్తులను విశేషం గా ఆకట్టుకుంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయం రంగు రంగు ల విద్యుత్ దీపాలతో, మామిడి తోరణాలతో దేవాలయం కళ కళ లాడుతూ వుంది. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పల్ల కీ సేవలు నిర్వహిస్తున్నారు.



ఈ కార్యక్రమంలో ఈ వో గుజ్జుల కొండారెడ్డి, అధ్యాపకులు శ్రీ మాన్ రామచంద్రా చార్యులు, స్థానాచార్యులు, అర్చకులు మురళీకృష్ణమా చార్యులు, భాస్కరా చార్యులు మహిళ భక్తులు గుండా ఆండాలు, ఉప్ప ల పద్మ, వెన్న పద్మ , వంకాయల పద్మ, పిచ్చమ్మ, భారతమ్మ, సుక న్య, లలిత తదితరులు పాల్గొన్నారు

# రైస్ మిల్ హమాలి వేతనాల డిమాండ్ నోటీస్ అందజేత

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:*

పెరిగిన ధరల కనుగుణంగా రైస్ మిల్ కార్మికుల వేతనాలు పెంచాలని హమాలి సంఘం గౌరవ అధ్యక్షుడు మేకల నాగేశ్వరావు డిమాండ్ చేశారు. రైస్ మిల్లుల కార్మికుల 10 హక్కులతో కూడిన డిమాండ్ల నోటీసును సోమవారం రైస్ మిల్లర్స్ యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలి లకు 30 ఇవ్వాలని, బోనస్, పిఎఫ్, గ్రాట్యుటీ, లాంటి అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరా రు. వలస కార్మికులకు రైస్ మిల్లుల్లో కనీస వసతి సౌకర్యా లు కల్పించాలని కోరారు. హమా లీ లంతా సంఘటిత మై పోరాడి అనేక హక్కులు సాధించుకున్నా రని, బస్తాలు మోసి మోసి మోకా ళ్లు, వెన్నెముక అరిగిపోతున్నా యని వారికి ప్రభుత్వమే ఉచితంగా వైద్య సహాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల పిల్లలకు విద్య, సహ కార బ్యాంకు రుణ సాధ్యం అందించేలా చర్యలు తీసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం అధ్యక్షులు పార్త బోయిన గురవయ్య, రాజు, పటేల్ ప్రభు, చిన్న నాగేశ్వర రావు,ముఖేష్, రైస్ మిల్ అధ్యక్షులు పోలి శెట్టి నరసింహా రావు, మాజీ అధ్యక్షులు అప్పా రావు, తదితర నాయకులు పాల్గొన్నారు



## హుజూర్ నగర్ వార్త

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

*చింతలపాలెం ( ప్రభాత వార్త) ఫిబ్రవరి 10:*



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి పని చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మధిర సత్యనారాయణ రెడ్డి అన్నారు.. సోమవారం మండల కేంద్రంలో రాబోయే మండల ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి మండల పార్టీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు..ఈ సమావేశంలో భాగంగా మండల కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం గురించి చర్చించడం జరిగిందన్నారు.. . ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మొర్తల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొత్త మద్ది వెంకటరెడ్డి, మాజి వైస్ ఎంపీపీ పోల్నేడి శ్రీనివాసరావు, నాయకులు సుబ్బారావు, సైదా, రోసి రెడ్డి, నెమలిపురి శ్రీనివాస్ రెడ్డి, వీరబాబు, సత్యం, రామకోటిరెడ్డి, షేక్ మైబల్లి, శ్రీనివాసరావు.గోవింద్ రెడ్డి, . దాసు బ్రహ్మం. ఉప్పలపాటి నరేష్. చింతీర్యాల. శ్రీను. చింతీర్యాల. బిక్షం. పేరుపొంగు. శీను. హనుమంతరావు, నరసింహారావు, ఉపేందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంస్థల ఓటర్ల జాబితా ప్రదర్శన

*చింతలపాలెం ( ప్రభాతవార్త ) ఫిబ్రవరి 10:*



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం స్థానిక సంస్థలు ఎంపీటీసీ, జడ్పిటిసి లకు సంబంధించిన ఓటర్ల జాబితాను ఎంపిడిఓ భూపాల్ రెడ్డి ప్రదర్శించారు..ఈ జాబితాను గ్రామ పంచాయితీలో అందుబాటులో ఉంచుతామని , ఎవరికైనా అభ్యంతరాలు ఉన్న యెడల సంబంధింత అధికారులకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది కోటి తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా విడుదల

*నేరేడుచర్ల ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీటీసీ, జడ్ పి టిసి ల ఓటర్ల జాబితాను జిల్లా సహాయ ఎన్నికల అధికారి ఎండిఓ సోమసుందర్ రెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ హరి సింగ్, పర్యవేక్షణ అధికారి విజయ కుమారి, గ్రామ కార్యదర్శులు స్వరూప, సంజయ్, సత్యనారాయణ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది కోటి తదితరులు పాల్గొన్నారు.

## కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో రేకుల షెడ్ నిర్మాణం

మోటకొండూర్ ఫిబ్రవరి 10 ప్రభాత వార్త

పెండలకడనే లేచి చదివితే చదువులో వెనుక బడిన వారు మొద్దులు కూడా బుద్ధుడు లా తయారు అవుతారని ప్రముఖ కవి,గాయకుడు చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రాంరెడ్డి అన్నారు.ఆయన సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ల ఆధ్వర్యంలో సోమవారం 20వేల రూపాయల ఆర్థిక సహాయంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజన వంటశాల కొరకు నిర్మించిన రేకుల షెడ్ ను చంద్రకళ, వెంకట్ రాంరెడ్డి,ప్రధానోపాధ్యాయులు కే రఘురాం రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థిని విద్యార్థులు మంచి పట్టుదలతో చదివి ర్యాంకులు సాధించాలని,మంచి ర్యాంకులు సాధించిన వారికి చేయూత, కంది పౌండేషన్ ల ఆధ్వర్యంలో తగిన పారితోషికం అందించనున్నట్లు తెలిపారు.



ప్రధానోపాధ్యాయులు కే రఘురాం రెడ్డి మాట్లాడుతూ కంది శశిధర్ రెడ్డి పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన రేకుల షెడ్ విద్యార్థులకు బాగా ఉపయోగపడుతుందని, గత రెండు సంవత్సరాల నుంచి ఈ షెడ్డు నిర్మాణానికి చూస్తున్నామని ఎండకు వానకు కోతుల బెరదతోటి చాలా ఇబ్బందులు పడ్డామని నిర్మాణానికి సహకరించిన కంది పౌండేషన్ ఇంతింతై వటుడింతై అన్నట్లు బాగా అభివృద్ధి చెంది మండలంలోనే కాకుండా జిల్లా,రాష్ట్ర స్థాయిలో చదివే పేద విద్యార్థులకు బాసటగా నిలువాలని కోరారు.ఈ కార్యక్రమంలో కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కంది అనిల్ కుమార్ రెడ్డి డైరెక్టర్ ఏనుగు నాగిరెడ్డి శ్వేతా రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




## భక్తి భావమే ముక్తిని ప్రసాదిస్తుంది"

రాజపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



ఆధునిక, యాంత్రిక యుగంలో భక్తి భావంతోటే ప్రేమ ఆప్యాయతలు కలుగుతాయని తద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఆలేరు బార్ అసోసియేషన్ చైర్మన్ శ్రీ జూకంటి రవీందర్ పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం బేగంపేట గ్రామంలోని శ్రీ వీర సోమేశ్వర స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజలంతా దైవారాధన, భక్తి భావంతో ఉన్నప్పుడే మానసిక ప్రశాంత చేకూరుతుందని చెప్పారు. వార్షికోత్సవం సందర్భంగా ఉదయం పుణ్యాహవాచనము, నవగ్రహ పూజ, లక్ష్మీ గణపతి హోమము, రుద్రహోమము, చండీ హోమము నిర్వహించారు. శ్రీ శంకర్ గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ వీర సోమేశ్వరునికి వన మూలికలు, సుగంధ ద్రవ్యాలతో ఘనంగా అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త దీపావళి శ్రావణ్ కుమార్ రుత్వికులను, పండితులను, పూజారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పగడాల వంశస్థులు శ్రీ పగడాల హరినాథ్, శ్రీశైలం, శివప్రసాద్, సంపత్, సందీప్, శశాంక్, శివశంకర్, వినయ్, శివ సాయి మాజీ ఎంపీటీసీ శ్రీ భోగ హరినాథ్ వివిధ పార్టీల నాయకులు శ్రీ కల్లెం కృష్ణ, శ్రీ ఇంద్రారెడ్డి, శ్రీ అచ్యుత రెడ్డి, లింగం, శశి గౌడ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని శ్రీ దొంతినేని యాదగిరిరావు, శ్రీ అంజిరెడ్డి ప్రారంభించారు. గ్రామ ప్రజలు, భజన బృందాలు పెద్ద ఎత్తున హాజరై వార్షికోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేశారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ఆలేరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ఆలేరు మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో సోమవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యాలయ ప్రధాన చార్యులు బండి రాజుల శంకర్ మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ఉపాధ్యాయ వృత్తిని మించిన పవిత్రమైన వృత్తి ఇంకొకటి లేదని అన్నారు. తల్లిదండ్రుల తర్వాత పిల్లల క్షేమాన్ని, ఉజ్వల భవిష్యత్తును కోరుకునేది విద్యాబుద్ధులను నేర్పే గురివేనని అన్నారు. గురువుకు అంతటి ఉన్న ఉన్నతమైన స్థానాన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కడారి పరమేశ్వరి, కాయితి



అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, యానాల సరస్వతి, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని, ఎం.కృష్ణమూర్తి, వేముల భవాని, హేమలత, మోనిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమకు ప్రతిబింబం స్నేహం

ఆలేరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



ప్రేమకు ప్రతిబింబం స్నేహమని స్నేహం లేని జీవితం ఊహించలేమని ప్రముఖ కవి జాతీయ ఉత్తమ గేయ పురస్కార గ్రహీత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ అన్నారు సోమవారం ఆలేరు పట్టణం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ యాది పెండెం ఫౌండేషన్ రచన సాహితీ కళావేదిక తేజ సాహిత్య సేవా సంస్థ సంయుక్త నిర్వహణలో ప్రముఖ కవి చరిత్ర పరిశోధకులు రామోజు హరి గోపాల్ మినీ కవితల సంపుటి దోస్తావా పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆచరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా స్నేహానికి కవిత్వమే వారధి అని మొదలైన అల్లాటి స్నేహం నేను అశోక్ హరి గోపాల్ సుభాష్ సుధాకర్ జయంత్ కలిసిపోయి 50 ఏళ్లుగా సతత హరితమై సాగి వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, పెండెం సత్యనారాయణ, సీనియర్ పాత్రికేయులు డాక్టర్ తిరునగరి శ్రీనివాస్, డాక్టర్ పోరెడ్డి రంగయ్య, పి నాగరాజు, యంబ నర్సింహులు,బండి రాజుల శంకర్, నాయకులు ఆకవరం మోహన్ రావు, దూడ మధు సుధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రాజాపేట, ఫిబ్రవరి 10



రాజపేట మండలం బొందుగుల గ్రామంలో 2004 2005 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థులు, విద్యనేర్పిన గురువులతో కలిసి రోజంతా పాఠశాల ఆవరణలో సంతోషంగా గడుపుతూ చదువుకున్న సమయంలో తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని గురువుల ఆశీర్వాదం పొందారు. గురువులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అందరు కలిసి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడారు.

## ము సాయిదా ఓటర్ జాబితా ప్రదర్శన

. త్రిపురారం. ప్రభాతవార్త:



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రెండవ సాధారణ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మండల, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గం ల ముసాయిదా ఓటర్ జాబితాను సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గ నిర్దేశాల మేరకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం మండలంలోని 12 ఎంపీటీసీల కు సంబంధించిన36,948 మంది ఓటర్లు గల ముసాయిదా ఓటర్ జాబితా పై అభ్యంతరాలు ఉంటే ఈనెల 13 లోగా తమ కార్యాలయంలో ఆధారాలతో సమర్పించాలని, ఈనెల 14న అభ్యంతరాలపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్ణయం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు అలుగుపెల్లి దయాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, జూనియర్ అసిస్టెంట్ మహేష్, సిబ్బంది అనిఫా, కలకొండ శివ, మంజుల, మణికంఠ తదితరులున్నారు.

## నూతన సాంకేతికతతో అధిక దిగుబడులు సాధించాలి

త్రిపురారం. ప్రభాతవార్త:



వ్యవసాయ రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని పంట దిగుబడులను పెంచుకోవాలని కంపాస్ సాగర్ కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ ఎస్ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండలంలోని నీలాయిగూడెం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నేరుగా వరివిత్తే పద్ధతులపై రైతులకు క్షేత్ర ప్రదర్శనలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రమ్ము సీడర్ తో నేరుగా వరి విత్తే పద్ధతులతో తక్కువ నీటి సాంద్రత తో సమయం, డబ్బు ఆదా చేయడంతో పాటు కూలీల కొరతను అధిగమించవచ్చన్నారు. ఈ పద్ధతిలో ప్రధమంగా కలుపు నిర్మూలనను చేపడితే పంట దుబ్బు చేసి ఏ పుగా పెరుగుతుందన్నారు. ఈ సాగు పద్ధతిలో రైతుల అనుభవాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

## గ్రామాలలో నీటి కొరత లేకుండా చూడాలి

మాడుగులపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

.మండలంలోని, పలు గ్రామాలలో నిత్యావసరాల కోసం వినియోగించే నీటి కొరతను తీర్చాలని, వేసవి సమీపిస్తుండడంతో, రోజువారి నిత్యావసరాలకు వినియోగించే నీటి కొరత లేకుండా చూడాలని, బొమ్మకల్ గ్రామం లో రెండు రోజులుగా నీళ్లు రావడం లేదని, మిషన్ భగీరథ ద్వారా అందించే నీటి విషయం లో, కల్వల పాలెం గ్రామం లో, ఎస్ సి కాలనిలో భగీరథ నీటి పైపు లైన్ లు, వేసిన చోటనే, తవ్వి డ్రేనేజి నిర్మించారని, ఇటు భగీరథ నీరు రాక, అటు డ్రేనేజి నిర్మాణం సరిగ్గా లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, వేసవి ని దృష్టిలో ఉంచుకొని అధికారులు,నీటి కొరత లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## చేనేత పొదుపు పథకం కోసం దరఖాస్తుల స్వీకరణ

ఆలేరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ఆలేరు మండల కేంద్రంలోని శివశంకర్ సిల్క్ సొసైటీ అధ్యక్షుడు చింతకింది మల్లేశం ఆధ్వర్యంలో చేనేత జౌళి శాఖ ఫీల్డ్ ఆఫీసర్ సత్యనారాయణకు చేనేత కార్మికులు దరఖాస్తు ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి చేనేత పొదుపు పథకం కోహర్యులందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు గట్టు రాజు,సిద్ధులు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వయం ఉపాధి నీ ఎంచుకోవాలి

*నాగారం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

యువత జీవితంలో ముందుకు సాగేందుకు స్వయం ఉపాధి నీ ఎంచుకోవాలి అని నాగారం ఎస్ ఐ ఐలయ్య అన్నారు. సోమవారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా లో డి. వీరలక్ష్మణరాజు ఉపాధి కోసం ఏర్పరచుకున్న రాయల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాల పై ఆధారపడకుండా స్వయం ఉపాధిని ఏర్పరచుకొని జీవితంలో అభివృద్ధి వైపు అడుగులు వేయాలని ఆయన సూచించారు. స్వయం ఉపాధి ఏర్పాటు వలన యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఉంటారని అన్నారు. ఈ



కార్యక్రమంలో ఎలమకంటి సోమయ్య కొండ మల్లేష్ గుండ్ల తిరుపతి డి.వెంకన్న ఎల్లయ్య నరేష్ రవీందర్ జోసెఫ్ మహేష్ శివ చంద్రశేఖర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*



భారతీయులకు బేడీలు వేసి పంపిస్తున్న ట్రంప్ దురహంకార చర్యల్ని ఖండించాలని, స్వదేశస్తులకు ట్రంప్ బేడీలు వేసిన స్పందించని మోడీ చర్యలు సిగ్గు చేటని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక విమర్శించారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ చౌరస్తాలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో భారతీయులను నేరస్తులుగా చెప్పి యుద్ధకైదిలను ట్రీట్ చేసినట్లు చేతులకు, కాళ్లకు బేడీలు వేసి పంపిస్తున్న అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ దురహంకారపూరిత చర్యలను ఖండిస్తూ ట్రంప్ దిష్టి బొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ ప్రపంచ దేశాల ప్రజల్ని అమెరికా అధ్యక్షులు ట్రంప్ అవమాన పరుస్తూ, ఆత్మభిమానం దెబ్బతినేలాగా జులుం ప్రదర్శించడం సిగ్గు చేటు అన్నారు. ప్రపంచ దేశాలు ట్రంప్ చర్యలను వ్యతిరేకిస్తు నిరసన తెలుపుతుంటే మన దేశప్రధాని మోడీ మాత్రం మౌనం వహిస్తూ ట్రంప్ కు మద్దత్తు ఇవ్వడం శోచనీయం అన్నారు. ఎన్నికల్లో ట్రంప్ గెలువు కోసం మద్దుత్తు ఇచ్చినందుకు మోడీకి ట్రంప్ ఇలా షాక్ ఇచ్చాడని అన్నారు.భారతీయ పౌరులను అవమానంకు గురిచేసిన బిజెపి పార్టీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తోటి హిందువులకు తీవ్రమైన అవమానం జరిగిన స్పందించక పోవడం దగకోరు తనమే అవుతుంది అన్నారు. హిందువుల కోసమే పనిచేస్తున్నామంటున్న ప్రధాని మోడీ హిందువులపై అమెరికా అధ్యక్షులు ట్రంప్ చేస్తున్న అకృత్యాలను ఖండించక పోవడం తన నకిలీ హిందుత్వాన్ని తెలియజేస్తుంది అన్నారు.అమెరికా అధ్యక్షులు ట్రంప్, భారత ప్రధాని మోడీ ఇద్దరు తోడుదొంగలే అని వీరి మతవాద కుట్రలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్,పార్టీ డివిజన్ నాయకులు ఎస్కె.సయ్యద్, చిత్తలూరి లింగయ్య, పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, పిఒడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ,ఐతరాజు పద్మ, టియూసిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు, జక్కుల శేషగిరి, ఆటో యూనియన్ నాయకులు పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి మందిరం లో గోశాల పూజలు

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి నగర్ లో గల శ్రీ సాయి సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గోశాల పూజలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి పిసిసి డెలిగేట్, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోపూజ, ద్వార పూజ, కు, గోశాల ప్రవేశం, గణపతి పూజ పుణ్యాహవాచనం, పంచగవ్యప్రాసన దీక్ష ధారణ, అఖండ స్థాపన, వాస్తు మండపారాధన, అగ్ని మదనం, రుద్ర హోమం, వాస్తుబలి పర్యగ్నికరణ, శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోశాలలో ఏర్పాటుచేసిన గోవులకు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద నిర్వహించారు. వేదంల్ల వాస్తువ్యులు బ్రహ్మశ్రీ గూడూరి గోపికృష్ణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీ సాయి సేవా సమితి ట్రస్ట్ అధ్యక్షులు కర్నాటి రవికుమార్ ప్రధాన కార్యదర్శి మన్నెం సదాశివరెడ్డి కోశాధికారి పోతుగంటి మల్లికార్జున్,



మందిర అర్చకులు వలివేటి విశ్వేశ్వర శర్మ, గంగాధర శర్మ, తల్లాడ వెంకటేశ్వర్లు, మొరిశెట్టి శ్రీనివాస్, గుండా రమేష్, నరేందర్ రెడ్డి, తల్లాడ రాంప్రసన్న, పటేల్ నరసింహారెడ్డి, రవీంద్రనాథ్, సైదులు, సూర్యనారాయణమూర్తి, నరసింహారావు, బొమ్మిడి శ్రీనివాస్, రాంబాబు, శ్రీరామ్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబైన భవాని శంభు లింగేశ్వర ఆలయం

*తుంగతుర్తి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో ఈనెల 25 నుండి జరిగే భవాని శంభు లింగేశ్వర స్వామి ఆలయ వేడుకలకు ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దొనకొండ రమేష్ తెలిపారు సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేడుకల ఏర్పాట్లు భాగంగా ఆలయాన్ని లక్ష రూపాయల నిధులు వెచ్చించి రంగులతో ఆలయాన్ని తీర్చిదిద్దామని తెలిపారు భక్తులు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు ఈనెల 25న అభిషేకాలు 26న స్వామి వారి కళ్యాణం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి కల్యాణ ఉత్సవంలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు



## బలహీన వర్గాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గా, పూల రవీందర్

*.మాడుగులపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త.*



సోమవారం నాడు, ఎస్ సి, ఎస్ టీ, బీ సి, మైనారిటీ ఉపాధ్యాయ వర్గాల తరపున నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గా, సోమవారం నాడు నల్గొండ లో, నామినేషన్ వేసిన, పూల రవీందర్, ఈ సందర్భంగా మాడుగులపల్లి మండలానికి చెందిన పాముల పాడు (జెడ్ పి ఎచ్ ఎస్ ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు, పి డి (ఫిజికల్ డైరెక్టర్ ) రవీందర్ రెడ్డి, మాట్లాడుతూ ఎస్ సి, ఎస్ టీ, బీ సి, మైనారిటీ వర్గాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గా, మండలిలో తమ సమస్యల పై గళం వినిపించేందుకు, పూల రవీందర్ ను గెలిపించు కోవాల్సిన బాధ్యత మనపై ఉందని మాట్లాడారు.




## డ్రమ్ సీడర్ , వెదజల్లే పద్ధతులతో అధిక దిగుబడులు

**..కే.వి కే గడ్డిపల్లి శాస్త్రవేత్త డి నరేష్**

*మోతె.. ఫిబ్రవరి 10 ప్రభాతవార్త.*



..వరి లో డ్రమ్ సీడర్, వెదజల్లే పద్ధతులతో అధిక దిగుబడులు పొందవచ్చని కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త డి .నరేష్ అన్నారు. సోమవారం మండలంలోని మామిళ్ళగూడెం లో ఐ.సి.ఎ.ఆర్ భారతీయ వరి పరిశోధన సంస్థ, రాజేంద్ర నగర్ ఆధ్వర్యం లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ ఫండ్ సహకారంతో నేరుగా విత్తనాలు వేసే వరిసాగు పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. చీడ పీడల సమస్య, నీటి ,కలుపు యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కే . వి.కే శాస్త్రవేత్తలు సి.హెచ్.నరేష్, ఎ.కిరణ్, ఆయిల్ ఫామ్ పతాంజలి కంపెనీ సూర్యాపేట ఏరియా మేనేజర్ జనా హరీష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ని కలిసిన మట్టిపల్లి సైదులు

*మోతె.. ఫిబ్రవరి 10 ప్రభాతవార్త..*



.సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని హైదరాబాద్ లోని మాకినేని పున్నయ్య భవన్ లో సోమవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మట్టిపల్లి సైదులు మాట్లాడుతూ జాన్ వెస్లీ నాయకత్వంలో రాష్ట్రంలో సిపిఎం బలమైన పార్టీగా అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. ఆయన వెంట సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యురాలు జంపాల స్వరాజ్యం ఉన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీమహిళ అధ్యక్షురాలిగా..పులి సత్యమ్మ.

*తుంగతుర్తి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



తుంగతుర్తి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మండల పరిధిలో గానుబండ గ్రామానికి చెందిన పులి సత్యమ్మ ఎన్నికయ్యారు. ఈమెరకు ఆమెకు సూర్యాపేటలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు వేములకొండ పద్మ. జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావుకు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని మండలంలో అభివృద్ధి చేసేందుకు తను కృషి చేయడంతో పాటు స్థానిక ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానన్నారు .

# సాగునీటి సాధన కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలి

## కట్టా భగవంతరెడ్డి

చౌటుప్పల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

చౌటుప్పల్ ప్రాంతంలో సాగునీరు లేక ఉన్న కుంటలు, చెరువులు ఎండిపోయి తీవ్ర సాగునీటి, తాగునీటి కొరత ఏర్పడిందని, తక్షణమే ఈ ప్రాంతానికి సాగునీటి వసతి సాధించడమే లక్ష్యంగా ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని తెలంగాణ జల సాధన సమితి కన్వీనర్ ప్రొఫెసర్ కట్టా భగవంతరెడ్డి అన్నారు. ఎల్లగిరి, ఖైతాపురం, ఎల్లంబావి, అంతమ్మగూడెం, కొయ్యలగూడెం, మల్కాపురం, తూప్రాన్‌పేట గ్రామాల రైతులకు సాగునీటి సాధన కోసం ఆయా గ్రామాల రైతులతో కలిసి సోమవారం ఎల్లగిరి క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఆయా గ్రామాల్లో సాగునీటి వసతి లేక కుంటలు ఎండిపోయాయన్నారు. దీంతో మనుషులతో పాటు మూగ జీవాల, గీత, పెంపకం దారులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. సాగునీటి సాధన కోసం



ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. మెట్టు సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, వివిధ పార్టీల నాయకులు, రైతులు పాల్గొన్నారు.




## ఘనంగా శ్రీకృష్ణ విగ్రహా ప్రతిష్టా ప్రధమ వార్షికోత్సవ వేడుకలు



చౌటుప్పల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో సోమవారం శ్రీకృష్ణ గీతా మందిరంలో శ్రీకృష్ణ విగ్రహా ప్రతిష్టా ప్రధమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ మూర్తికి పంచామీత అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి మమా మంగళ హారతి, తీర్ధ ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అద్యక్షులు గడ్డం యాదగిరి, ప్రధాన కార్యదర్శి పొట్టబత్తిని పురుషోత్తం, వనం కృష్ణ, మాచర్ల సుదర్శన్, మాచర్ల కృష్ణ, గుర్రం కొండల్, పొట్టబత్తిని బాలరత్నం, అల్మాసిపేట రామకృష్ణ, గ్రామస్తులు తదితరులున్నారు.

## డ్రైనేజి కాలువలోకి దూసుకెళ్లిన కారు

చౌటుప్పల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ముందు సోమవారం పెను ప్రమాదం తప్పింది. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా తీసిన డ్రైనేజి కాలువ నిర్మాణంలో జాప్యం జరగడంతో అక్కడే యూ టర్న్ తీసుకునే స్థలం కావడంతో భారీ వాహనాలను సర్వీసు రోడ్డులోకి రాలేకపోతున్నాయి. సోమవారం ఉదయం ఓ కారు జాతీయ రహదారి మీదు నుంచి తంగడపల్లి రోడ్డులోకి రావాల్సి ఉండగా ఒక్క సారిగా డ్రైనేజి కాలువలోకి దూసుకెళ్లింది. డ్రైవర్ అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది. కాగా గత నెల రోజుల నుంచి అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువ నిర్మాణంలో జాప్యం జరుగడంపై సర్వత్రి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## చంద్రమ్మకు నివాళులు అర్పించిన నాయకులు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



ఇటీవలి మృతి చెందిన మండలంలోని చిన్న నారాయణపురం గ్రామానికి చెందిన గంటిల చంద్రయ్య సతీమణి చంద్రమ్మ దశదినకర్మ లో పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు నార్కట్‌పల్లి మండల మాజీ జెడ్పిటిసి దూది మెట్ల సత్తయ్య యాదవ్ .ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

అక్కినపల్లి గ్రామానికి చెందిన ఆకుల యాదయ్య గౌడ్ సతీమణి ఆకుల మణెమ్మ అనారోగ్య కారణంగా అకాల మరణం చెందారు.సోమవారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయంగా 10000 రూపాయలు అందించారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాయం శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాదాస్ చంద్రశేఖర్, ముద్దం శంకరయ్య ,బందరపు వెంకన్న,కోణం సత్యం తదితరులు ఉన్నారు.



## పరీక్షల నిర్వహణపై సూచనలను అందించిన విసి

నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పీజీ మూడో సెమిస్టర్ పరీక్షలను పర్యవేక్షించిన ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్. సి ఓ ఈ డా ఉపేందర్ రెడ్డి తో కలిసి ఆర్ట్స్ కళాశాల మరియు బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల మరియు సైన్స్ కళాశాల సెంటర్లను సందర్శించి పరీక్ష విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సి ఓ ఈ మరియు సూపరింటెండెంట్లలకు పరీక్ష నిర్వహణపై పలు సూచనలు అందించారు.

## ఎన్క్యుఏఎస్‌కు చర్యలు చేపట్టాలి

నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



నేషనల్ క్యాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ ( ఎన్క్యూఏఎస్) సర్టిఫికేట్ పొందడానికి అవసరమైన అన్ని చర్యలను చేపట్టాలని జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు.సోమవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఎల్లారెడ్డిగూడెంను ఆలయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 1న గల ఎన్క్యూఏఎస్ సర్టిఫికేషన్ కొరకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట డిప్యూటీ డిఎమ్‌హెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, ఫార్మసీ సూపర్వైజర్ వీరారెడ్డి,ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ మమత ,సూపర్వైజర్ మధుసూదన్, ఆరోగ్య సిబ్బంది శేఖర్ నిర్మల పాల్గొన్నారు .

## జిల్లా స్థాయిలో మెరిసిన విద్యార్థి

నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

జిల్లా స్థాయి ఫిజికల్ సైన్స్ పోటీలలో మండలంలోని యల్లారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి తన ప్రతిభను కనబరిచి 7వ స్థానంలో నిలిచాడు.తన ప్రతిబతో ఉత్తమ ఫలితం సాధించినందుకు గాను ఆయనకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులు సోమవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘణంగా నిర్వహించారు. ఒక్కరోజు పాటు అధికారులుగా, ఉపాధ్యాయులుగా, ప్రజా ప్రతినిధులుగా విధులు నిర్వహించి పలువురి మన్ననలను పొందారు. సిఎంగా యు.నందు, శాసన సభ్యులుగా బి.శివకృష్ణ, కలెక్టర్‌గా యు.ప్రసన్న, డిఇఓగా యు.ప్రసన్న, ఎంఇఓగా ఎం.పూజ, ప్రధానోపాధ్యాయులుగా ఎస్.మేఘనలు వ్యవహారించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనపర్చిన వారికి బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. వేడుకల్లో ప్రధానోపాధ్యాయులు డి.భార్గవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

చౌటుప్పల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం లింగోజిగూడెం స్టేజి సమీపంలో సోమవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ తెలిపారు. మృతి చెందిన వ్యక్తి దివీస్ పరిశ్రమ వైపు వెళ్లే మార్గంలో తోనుకునూరి వెంకటేశం ఇంటి సమీపంలో మూర్చ వచ్చి క్రింద పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి సుమారు 35 నుంచి 50 సం.రాల వయస్సు మధ్యలో ఉన్నాడని, ఆచూకీ తెలిసిన వ్యక్తులు తమకు సమాచారం అందించాలన్నారు.



## బీసీ కులగణనపై కాంగ్రెస్‌వి కాకిలెక్కలే

*భువనగిరి ,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*



ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ కులగణాలు లెక్కలు కాకి లెక్కలే నని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆరోపించారు .సోమవారం ఆయన భువనగిరి బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల పెంచడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని,అసెంబ్లీలో లఘు చర్చతో బీసీ ల కు ఎటువంటి లాభం లేదన్నారు.బీసీలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపునని,మేమెంతుంటే... మాకంత వాటా" అంటూ రాహుల్ గాంధీ నినాదం అంటూ ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు . రాజ్యాంగం పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ.. బీసీల విషయంలో ఎందుకు వెనక్కితగ్గుతున్నారన్నారు.

## కోర్టు స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*రామన్నపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



రామన్నపేట పట్టణ శివారులోశ కోర్టు కు ఏర్పాటుకు కేటాయించిన స్థలాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం రెవిన్యూ, బార్ అసోసియేషన్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులతో కలిసి సోమవారం పరిశీలించారు. కోర్టు భవనాల వద్దకు దారి విద్యుత్ స్తంభాలు తదితర అంశాలపై ఆరా తీశారు. రెవిన్యూ బార్ అసోసియేషన్ సభ్యులతో చర్చించి పలు సూచనలు చేశారు. కోర్టుల వద్దకు వెళ్లే దారిలో ఉన్న ధర్మారెడ్డి కాల్వపై వంతెన నిర్మించాలని న్యాయవాదులు ఈ సందర్భంగా ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం లోతుకుంటను పరిశీలించారు. లోతుకుంట శిఖం భూమి కబ్జాలకు గురికాకుండా సర్వే చేసి చుట్టూ హద్దు రాళ్లు ఏర్పాటు చేయాలనీ ఎమ్మెల్యే రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. కుంటలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో వి.శేఖర్ రెడ్డి, తాసిల్దార్ లాల్ బహదూర్ ఎంపీడీవో యాకూబ్ నాయక్, సర్వేయర్ సోనీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి అబ్దుల్ మజీద్, అడ్వకేట్స్ జినుకల ప్రభాకర్, చుక్క శ్రవణ్ కుమార్, నూతి రమేష్, లింగస్వామి, సత్యనారాయణ, సంగిశెట్టి బాలరాజు, వివిధ పార్టీల నాయకులు గంగుల రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, జెల్లా వెంకటేశం, పెద్దగోని వెంకటేష్, మేక అశోక్ రెడ్డి, జెల్లెల పెంటయ్య, ఊట్కూరి నరసింహ, గుత్తా నర్సి రెడ్డి, వనం చంద్రశేఖర్, ఎండి రెహాన్, ఎండి అక్రమ్, ఎర్ర శేఖర్ గౌడ్, గోదాసు పృధ్వి, రామిని రమేష్, ఎండి నాసర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన వ్యక్తికి పెయింటర్స్ అసోసియేషన్ సాయం

*రాజాపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన నీల పెద్దిరాజు ప్రమాదానికి గురికాగా పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం 9000 రూపాయల ఆర్థిక సాయం చేసి, పరామర్శించి మనోధైర్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు. కలకుంట్ల చంద్రశేఖర్. ఉపాధ్యక్షులు బొట్టు భాను. ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శేఖర్. సభ్యులు పశుల వీరేషం. చల్లూరి బాలస్వామి. కలకుంట్ల అశోక్. కలకుంట్ల నాగరాజు. కలకుంట్ల కలకృష్ణ భానుచందర్ పెద్ద. కలకుంట్ల భానుచందర్ చిన్న కలకుంట్ల సందీప్ కుమార్. ఇటికలా క్రాంతి కుమార్. కలకుంట్ల మహేష్. కలకుంట్ల బాబు. పొన్నమైన ఉప్పలయ్య. కుందనపల్లి రాజు. గౌరయిపల్లి స్వామి. కలకుంట్ల వెంకటేష్, కలకుంట్ల రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీనరసింహ్మా స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

*బీబీనగర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*



మండలంలోని గొల్లగూడెం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ్మా స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాసులు, చింతల సుదర్శన్ రెడ్డి, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్ గుప్తా, మాజీ సర్పంచ్ గుండెబోయిన రమేష్ యాదవ్, నాయకులు కొలను దేవేందర్ రెడ్డి, మంచాల రవికుమార్, గోరుకంటి బాలచందర్, పిట్టల అశోక్, సోమారం శంకర్, శ్రీశైలం, లక్ష్మీనారాయణ, జక్కి నగేష్, భాస్కర్ గౌడ్, ఎర్ర శేఖర్ రెడ్డి, జిట్టా హరికిషన్ రెడ్డి, యాస సంతోష్ రెడ్డి, మట్ట గోపి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఉప కేంద్రానికి రాక్స్ పంపిణీ

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*



మండలంలోని పల్లెపహాడు గ్రామంలో ప్రాథమిక ఉపకేంద్రం హాస్పటల్ కి రేహశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తపల్లి గోవర్ధన్ సోమవారం రాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పేద ప్రజలకు అందుబాటులో ప్రాథమిక ఉపకేంద్రాలను ఏర్పాటు చేసినందుకు పల్లెల్లో వచ్చే రోగలకు మెరుగైన వైద్యం అందిస్తూ,పలు రకాల వైద్య పరీక్షలు అందుబాటులో చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం హేమ,కాలే మల్లేష్, ఇందూరి నరేష్,గజ్జెల్లి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

## కనకదుర్గమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవం

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*



మండలంలో కనకదుర్గమ్మ ఆలయ వార్షికోత్సవంలో ఆలయ ధర్మకర్త ఏనుగు సురేందర్ రెడ్డి సుగంధిని దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. అనంతరం చండి హోమం, మహా కుంభాభిషేకం శిఖరం ప్రోక్షణ అన్ని దేవతలకు అభిషేకం అలంకరణ పూర్ణహుతి మంగళహారతి నిర్వహించి అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అఖిలపక్ష నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## తోటి స్నేహితురాలికీ చేయూత

*.బొమ్మలరామారం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

: మండలంలోని మునిరాబాద్ గ్రామానికి చెందిన పాండాల శ్రీలత భర్త ప్రవీణ్ గౌడ్, గత కొన్ని రోజుల క్రితం హార్ట్ ఎటాక్ తో మరణించాడు మృతి చెందిన విషయం తెలుసుకున్న పదవ తరగతి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ జలాల్పూర్ చెందిన(20062007) బ్యాచికి చెందిన విద్యార్థులు తోటి స్నేహితురాలు శ్రీలత కుటుంబాన్ని పరామర్శించి సోమవారం 81500/ రూపాయలు హార్థిక సాహయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్నేహితురాలు కుంటుంబానికి ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకర విషయం అని అన్నారు. ఆమె కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు పాల్గొన్నారు...



## మాజీ సర్పంచ్ సీతారాం రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన గుత్తా

*నేరేడుచర్ల ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



నేరడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సీతారాం రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులనుపరామర్శించారు ఈ సందర్భంగా గుత్తాసుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ సీతారాం రెడ్డి 23 సంవత్సరాలు నేరడుచర్ల సర్పంచ్ గా గ్రామానికి ఆయన చేసిన అభివృద్ధి సేవలు మరువలేనివని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, రామాపురం మాజీ సర్పంచ్ చింతమల సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ శీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంటూరు శ్రీనివాస్ పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నేరేడుచర్ల ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల 11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఈనెల 11న మంగళవారం విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడుతున్నట్లు ట్రాన్స్ కో ఇన్ ఛార్జి ఏఈ పందిరి శ్రీనివాస్ సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ దిర్శించర్ల సబ్ స్టేషన్ లో మెయింటనెన్సు పనులు మరియు 11 కేవీ ఫీడర్ లో మరమ్మతులు జరుగుతున్నందున ఉదయం 1000 గంటల నుండి మధ్యాహ్నం 100 గంటల వరకు దిర్శించర్ల సబ్ స్టేషన్ కింద ఉన్న అన్ని 11 కేవీ ఫీడర్లకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## అభివృద్ధిపై చర్చకు బీఆర్ఎస్ సిద్ధమా

### బద్దం వాసుదేవ రెడ్డి

*బీబీనగర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*



భువనగిరి నియోజకవర్గం లో గత ప్రభుత్వంలో పది సంవత్సరాలలో జరిగినఅభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధిపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు చర్చకు సిద్ధమా అని యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి సవాలు విసిరారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపొందిన తరువాత నియోజకవర్గంలోని ప్రధాన సాగునీటి కాలువైన బునాది గాని కాలువ.ధర్మారెడ్డి, పిలాయి పల్లి కాలువలకు దాదాపు 500 కోట్లు నిధులు తీసుకొచ్చారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు ఇప్పించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో అధికారంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,కొత్త రేషన్ కార్డు ఇప్పిచ్చిన దాఖలాలు లేవు అని అన్నారు. గత ప్రభుత్వం నుండి సాగు నీటి కాలువల కోసం నిధులు తేగలిగినాడ అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వస్తున్న ఆదరణ చూసి భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా సర్వేల పేరుతో ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా చిల్లర పనులు మానుకొని జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవద్దని, ప్రజలను అయోమయానికి గురి చేయవద్దని తెలిపారు.

## మృతుల కుటుంబాల ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య

*గుండాల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*


:జర్నలిస్ట్ మల్లారెడ్డి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించారు .మల్లారెడ్డి తండ్రి అనారోగ్యానికి గురై చనిపోవడంతో ఆయన మండలంలోని మాసాన్ పల్లి గ్రామంలో మృతిని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి కుటుంబాన్ని ఆయన పరామర్శించి ఓదార్చారు. అలాగే మండలంలోని సుద్దాల గ్రామంలో బడక వెంకన్న, సీతారాంపురం గ్రామంలో కాశయ్యల కుటుంబాలను భిక్షమయ్యగౌడ్ పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు యండి .ఖలీల్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి, మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణ రెడ్డి, నాయకులు మద్దుల బాల్ రెడ్డి, బబ్బూరి సుధాకర్ ,మొగులాల్, భిక్షపతి ,ఎర్ర వెంకన్న తదితరులు పాల్గొన్నారు..

# పాతగుట్టలో శోభాయమానంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలు

## -మంత్రముగ్ధులను చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లాలోని పాతగుట్టలో గల శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ తరుణంలో సోమవారం ఉదయం శ్రీస్వామి వారి



నిత్యారాధనల అనంతరం పారాయణీకులచే నిత్య ప్రబంధ వేదపారాయణం, మూలమంత్ర, మూర్తిమంత్ర జపములు, శ్రీలక్ష్మీ అష్టోత్తర నామ జపములను కన్నులపండువగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు హవనం, ఉదయం 9.30 గంటలకు తిరుమంజన ఉత్సవం, హనుమంత వాహన సేవ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకను ఆలయ ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చకబృందం, పారాయణీకులు అత్యంత వైభవంగా పాంచరాత్రగమానుసారంగా నిర్వహించారు. అదేవిధంగా సాయంకాలం నిత్యారాధనల అనంతరం వేద పారాయణీకులచే 6 గంటలకు హవనం, నిర్వహించారు. 7.30 గంటలకు శ్రీస్వామి వారిని బ్రహ్మోత్సవ తిరుకళ్యాణోత్సవ అలంకార సేవ గజవాహనంపై ఆస్థాన మండపంకు వేంచేపు చేసి ప్రధానార్చకుల పర్యవేక్షణలో ఉపప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చకబృందం, వేదపండితులు, సుముహూర్తంలో శ్రీస్వామి వారి, అమ్మవారి కళ్యాణ వేడుకను నేత్రపర్వంగా నిర్వహించారు. మహామంత్ర పుష్ప పఠనం, చతుర్వేద పారాయణములు,



మహదాశీర్వచనం, నిర్వహించారు. అనంతరం కళ్యాణ దంపతులకు శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి అలంకార సేవ భక్తుల భజనలతో, కోలాటాలతో, మేళతాళాముల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహామూర్తి, కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు.

## -మంత్రముగ్ధులను సాంస్కృతిక కార్యక్రమాలు

బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం పలువురు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. దేవస్థానం ఆవరణంలో సాయంత్రం 4.30 గంటల నుంచి 5.15 గంటల వరకు శ్రీయాదాద్రి లక్ష్మి నరసింహాస్వామి మహిళా భజన



మండలి యాదగిరిగుట్ట వారిచే భజన కార్యక్రమం, 5.15 గంటల నుంచి 6 గంటల వరకు శ్రీ రామభక్త భజన మండలి, రాయగిరి వారిచే భజన కార్యక్రమం, అనంతరం 6 గంటల నుంచి 6.45 గంటల వరకు శ్రీ రాధిక సంగీత నృత్య అకాడమీ హైద్రాబాద్ వారిచే భక్తి సంగీతం కార్యక్రమం, 6.45 గంటల నుంచి 7.30 గంటల వరకు సిరి కూచిపూడి నృత్యాలయం భువనగిరి వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు.

# దివ్యవిమాన గోపుర మహాకుంభ సంప్రోక్షణకు తేదీలు ఖరారు

## -భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా ముమ్మర ఏర్పాట్లు

## -లక్ష మంది వరకు పులిహోర పంపిణీ చేసేలా చర్యలు

## -వివరాలు వెల్లడించిన ఈవో ఏ.భాస్కరరావు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దివ్యవిమాన గోపురం పనులు దాదాపు పూర్తయ్యాయని, ఈ నెల 14వ తేదీలోపు పనులు మొత్తం పూర్తి అవుతాయని దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈవో) ఏ.భాస్కరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. 19 నుంచి 23 వరకు మహాకుంభ సంప్రోక్షణకు వేదపండితులు ముహూర్తం ఖరారు చేశారని, ఈ ఐదు రోజులు నారసింహ హోమం జరిపి ఉదయం 11.54 నిమిషాలకు మహాకుంభ సంప్రోక్షణ ద్వారా స్వామి వారి విమానగోపురాన్ని స్వామికి అంకితం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమాలు శ్రీశ్రీశ్రీ పరమహంస వనమాములూ పీఠాధిపతి రామనుజ జీయర్‌స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుగుతాయని, 40 యేండ్ల తరువాత తన శిష్యబృందంతో స్వామి వారు యాదగిరిగుట్టకు రావడం జరుగుతుందని తెలియజేశారు. దివ్యవిమాన గోపురం కొరకు 68 కేజీల బంగారం వెచ్చించామని, శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారు వెలసిన మూలవరుల ఉన్న కొండ పైన ఉండే ఈ పంచతల గోపురం, 50.5 అడుగుల ఎత్తులో ఉండడంతో భారతదేశంలో అతిపెద్ద విమాన గోపురంగా ప్రాముఖ్యత సంతరించుకుందని అన్నారు. ఈ విమాన గోపుర ఆవిష్కరణ సమయానికి మనందరం ఉండడం మన పూర్వజన్మసుకృతం, దేవస్థానం తరుపున, జిల్లా కలెక్టర్ సహకారంతో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించామని, ఇందుకు కోసం దేవస్థానం మాఢ వీధుల్లో ఎల్‌ఈడీ స్క్రీన్‌ల ద్వారా ప్రత్యక్షప్రసారం అందజేస్తామని, కొండమీదకు రాలేని వారి సౌకర్యార్థం కొండ కింద, బస్టాండ్ ఏరియా, వ్రత మండపం వద్ద కూడా ఎల్‌ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, విమాన గోపురానికి విరాళాలు సమర్పించిన భక్తులకు లేఖల ద్వారా ఆహ్వానం పలుకుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు సుమారు లక్ష మంది వరకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేయనున్నామని, సామాన్య భక్తులు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాలు చర్యలు తీసుకుంటామన్నారు. కావున భక్తులందరూ ఈ పుణ్యకార్యంలో పాల్గొని శ్రీస్వామి వారి కృపకు పాత్రులవ్వాలని యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు కోరారు.

# క్రీడల్లో రాణించి గ్రామీణ స్థాయి నుండి జాతీయస్థాయికి ఎదగాలి

## -మిర్యాలగూడ గ్రామీణ ఎస్‌ఐ-2 వెంకటేశ్వర్లు

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*





యువత క్రీడల్లో రాణించి గ్రామీణ స్థాయి నుండి జాతీయస్థాయికి ఎదగాలని మిర్యాలగూడ గ్రామీణ ఎస్‌ఐ-2 వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం శ్రీసీతారామ లక్ష్మణ అంజనేయస్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మిర్యాలగూడ మండలం చిల్లాపురంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలను దేవస్థాన కమిటిఅధ్యక్షులు వెంకటేశ్వర్లుతో కలిసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వం, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు. అనంతరం శ్రీ సీతారామ లక్ష్మణ అంజనేయస్వామి దేవస్థాన కమిటి అధ్యక్షులు సాతునూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రథమ-20,116, ద్వితీయ-రూ.18,116, తృతీయ-రూ.15,116, నాల్గవ బహుమతి రూ.12,116, ఐదవ బహుమతిరూ.10,116, అరవ బహుమతి రూ.8,116లతో పాటు షీల్డ్ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీల నిర్వహణకు మంత్రాల ప్రతాప్‌రెడ్డిరూ.50వేలు బహుకరించారు. సుమారు 50 జట్లు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్ల శ్రీనివాస్‌రెడ్డి, జానపాటి శ్రీను, మల్లికంటి రేణుబాబు, మోతుకోరి సైదాచారి తదితరులు పాల్గొన్నారు.